# బడి బయట ఉన్న పిల్లలందరూ చదువుకునేలా ప్రత్యేక దృష్టి సారించాలి

● గద్వాల జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్



**గద్వాల ప్రతినిధి మే18 ప్రభాతవార్త:** చదువు మానేసి బడి బయట ఉన్న పిల్లలందరూ పాఠశాలల్లో చదువుకునేలా ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ అధికారులు ఆదేశించారు. శనివారం ఐడిఓసి లోని కాన్ఫరెన్స్ హాల్లో స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారులు, సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో బాల కార్మిక వ్యవస్థను సమూలంగా నిర్మూలించేందుకు పోలీస్, విద్యాశాఖల అధికారులు, సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ ముందు కెళ్లాలన్నారు. జూన్ నెల నుంచి అక్టోబర్ నెల వరకు బడిలో చేరిన విద్యార్థులు కొంతమంది వ్యవసాయ పనులకు వెళ్తం డదంతో హాజరు శాతం తగ్గుతోందని, ఆ ప్రభావం పదో తరగతి పరీక్ష ఫలితాలపై పడుతున్నట్లు గుర్తించామన్నారు. అలాగే పిల్లల్లో విద్యా ప్రమాణాలు పడిపోవడమే కాక ,వారు చదువులో వెనకబాడి అవకాశం ఉందన్నారు.జూన్1 నుంచి అంగన్ వాడీ బడి బాట కార్యక్రమం నిర్వహిస్తున్నందున మూడేళ్ల నిండిన చిన్నారులందరూ అంగన్ వాడీ కేంద్రాల్లో,చేరేలా తల్లి తండ్రులకు పిల్లలకు కల్పిస్తున్న సదుపాయాలు,పోషకాహారాన్ని అర్హులైన వారందరూ సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు. ఐసీడీఎస్, ఐసీపీఎస్, పోషణ అభియాన్,(డీహెచ్ఈడబ్ల్యు) డిస్ట్రిక్ట్ హబ్ ఏమ్పవర్మెంట్ ఆఫ్ ఉమెన్, (ఎన్‌హెచ్‌టీఎస్) న్యూట్రిషన్ అండ్ హెల్త్ ట్రాకింగ్ సిస్టం, (ఎస్ఎస్ఎఫ్ పీ) సుపెర్వైస్డ్ సప్లమెంటరి ఫీడింగ్ ప్రోగ్రాం సఖీ కేంద్రం పనితీరు, విధులను క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. ఆయా విభాగాలు అధికారులు తమ బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తించి, జిల్లాలో బాలల హక్కులు కాపాడేందుకు, మహిళా సాధికారతకు, వయోవృద్ధులు, ట్రాన్స్ జెండర్స్, దివ్యాంగుల సంక్షేమానికి కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమా వేశంలో డీ డబ్ల్యూవో సుధారాణి, జిల్లా బాలల సంరక్షణ అధికారి నర్సింహా, ఐసిడిఎస్ సిడిపిఓలు హేమలత, కమలాదేవి, సుజాత, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బీటీ 3 విత్తనాలు అమ్మితే లైసెన్సులు రద్దు

- ఎమ్మార్పీ ధరకంటే ఎక్కువ అమ్మొద్దు
- రైతులకు తప్పనిసరి బిల్లులు ఇవ్వాలి
- మహబూబ్‌నగ్ జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వెంకటేష్



విత్తన దుకాణాన్ని తనిఖీ చేస్తున్న డీఈఓ వెంకటేష్

**మహబూబ్‌నగర్ బ్యూరో,మే 18 ప్రభాతవార్త:** బిటీ త్రీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని, లైసెన్సులు రద్దు చేస్తామని మహబూబ్‌నగర్ జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బి.వెంకటేష్ హెచ్చరించారు. మహబూబ్‌నగర్ జిల్లా వ్యవసాయ అధికారి గోపినాథ్ జడ్చర్ల మండలంలోని రవీంద్ర, శివబాలాజీ, న్యూ శ్రీదేవి, మణికంఠ, నవిత మొదలగు విత్తన దుకాణాలను సందర్శించారు. ఈ సందర్భంగా డీఈఓ వెంకటేష్ మాట్లాడుతూ విత్తనాలను ఎమ్మార్పీ ధర కంటే ఎక్కువ ధరకు అమ్మవద్దని సూచించారు. ప్రస్తుత విత్తన నిల్వలు, వాటికి సంబంధించిన రిజిస్టర్లు, ఇన్వాయిస్‌లు పరిశీలించారు. విత్తనదుకాణాల డీలర్లకు తగు సూచనలు, నిబంధనలు తెలియజేశారు. నకిలీ విత్తనాలు, బిటి3 విత్తనాలు అమ్మితే ఖచ్చితంగా లైసెన్స్ రద్దు చేస్తామని హెచ్చరించారు. విత్తనాలు కొన్న రైతులకు ఖచ్చితంగా బిల్లు ఇవ్వాలని సూచించారు. ఏ రకం విత్తనాలు ఐనా ఖచ్చితంగా స్టాక్‌రిజిస్టర్‌లో నమోదు చేసి స్టాక్ బోర్డులో అప్డేట్ చేయాల్సిందిగా సూచించారు. విత్తనాలకు సంబంధించిన క్రయ విక్రయాలు ఎప్పటికప్పుడు వ్యవసాయ శాఖ అధికారులకు తెలియపరచాలన్నారు.

# అంబట్‌పల్లి సర్పంచ్ పదవిని ఎస్సీలకు రిజర్వు చేయాలి

● ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బంగారయ్య



**లింగాల,మే 18 ప్రభాతవార్త:** రానున్న గ్రామ పంచాయతీ ఎన్నికల్లో అంబట్‌పల్లి సర్పంచ్ పదవిని ఎస్సీలకు రిజర్వు చేయాలని ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బంగారయ్య డిమాండ్ చేశారు. శనివారం మండల పరిధిలోని అంబట్‌పల్లి గ్రామ దళిత సంఘాల నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రూపొందించిన 10 సంవత్సరాల కాలపరిమితి రిజర్వేషన్‌ను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడం తగదని అన్నారు. కొత్త రిజర్వేషన్‌తోనే గ్రామ పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించడం వల్ల తమలాంటి గ్రామాలకు న్యాయం జరుగుతుందని అన్నారు. మండలంలోని అతిపెద్ద గ్రామమైన అంబట్‌పల్లి సర్పంచ్ పదవి ఎస్సీలకు రిజర్వు చేయకపోవడం చాలా దురదృష్టకరమని, ప్రతిసారి తమకు అన్యాయమే జరుగుతుందని,ఈ సారి అయినా ఎస్సీలకు రిజర్వు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో 1975 నుంచి ఇప్పటివరకు ఓసి,బిసి, ఎస్టీసామాజిక వర్గాల నుంచి సర్పంచ్‌లుగా ఎన్నికైనట్లు తెలిపారు.2011 జనాభా లెక్కల ప్రకారం ఎస్సీల కన్నా ఎస్టీలు తక్కువ ఓటర్లు ఉన్నప్పటికి ఎస్టీలకు సర్పంచ్ పదవి రిజర్వు చేశారని తమకు అవకాశం కల్పించాలని అధికారులను కోరిన పట్టించుకోలేదని విమర్శించారు. గ్రామపంచాయతీలో రోస్టర్ విధానంలో రిజర్వేషన్లు నిర్ణయిస్తారని ప్రతి ఐదేళ్లకు ఒకసారి సామాజిక వర్గాల రిజర్వేషన్లు మారుతుంటాయని చట్టాలు చెబుతున్నాయని గుర్తు చేశారు. జనాభా ప్రాతిపదికన చూసిన 2024లో సుమారు 500 వరకు ఎస్సీ ఓటర్లు ఉన్నారని తెలిపారు. 350 మంది ఓటర్లు ఉంటేనే ఎస్టీలకు గ్రామ పంచాయతీ ఇస్తున్నా రు. అలాంటిది మా గ్రామంలో ఎస్సీ ఓటర్లు 500ల వరకు ఉన్నప్పటికి అంబటిపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ పదవికోసం 50 ఏళ్లుగా నిరీక్షిస్తున్న ఇప్పటి వరకు ఎస్సీలకు రిజర్వు చేయబడలేదని ఇది ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. భారత రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్ అంబేద్కర్ బలహీన వర్గాలు, అట్టడుగులో ఉన్న తక్కువ ప్రాతినిధ్యం, ప్రత్యేక రక్షణ అవసరమని వివిధ వర్గాలకు రాజకీయల్లో భాగస్వామ్యాన్ని నిర్ధారించడానికి రిజర్వేషన్ కల్పించారని గుర్తు చేశారు. అధికారులు, ప్రజాప్రతినిధుల కారణంగా నేటికి అంబటిపల్లి సర్పంచ్ పదవిఎస్సీలకు కేటాయించకుండా దూరంచేసి అన్యాయం చేశారని విమర్శించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రాబోయే స్థానిక ఎన్నికల్లో సర్పంచ్ పదవి ఎస్సీలకు రిజర్వు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో దళిత నాయకులు అశోక్, భీముడు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వాసవీమాత కన్యకా పరమేశ్వరి జయంతి వేడుకలు




**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మే 18 ప్రభాతవార్త:** శ్రీశైల పుణ్యక్షేత్రంలోని వాసవీ కన్యకా పరమేశ్వరి దేవాలయంలో శనివారం నిర్వహించిన కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి వేడుకల్లో ఆలయ కమిటీ ఆహ్వాన మేరకు రాష్ట్ర ఆర్య వైశ్య మహాసభ విద్యా కమిటీ చైర్మన్, మల్లిఖార్జున్ అన్నసత్ర చైర్మన్ మిడిదొడ్డి శ్యాంసుందర్, నాగర్‌కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, రాష్ట్ర నాయకులు బలుస శ్రీరాములు ఆధ్వర్యంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆర్యవైశ్య మహాసభ సభ్యులను ఆలయ అర్చకులు, కమిటీ సభ్యులు శాలు వాలతో ఘనంగా సన్మానించారు. అంతకు ముందు శ్రీశైల మల్లిఖార్జున స్వామిని ప్రత్యేక స్పర్శ దర్శనం చేసుకున్నారు. కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రధానకార్యదర్శి కలిమిచెర్ల రమేష్, వెల్దండ, వంగూరు మండలాల సంఘం అధ్యక్షులు ఉప్పు ఆంజనేయులు, మేడిశెట్టి సురేష్ తదితరులు ఉన్నారు.



వీసికి హాజరైన కలెక్టర్ రవినాయక్, అదనపు కలెక్టర్లు

మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట



# గ్రూప్-1 ప్రిలిమ్స్‌కు పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలి

- పరీక్ష కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించాలి
- సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలి
- ఎలక్ట్రానిక్ వస్తువులను అనుమతించవద్దు
- నిబంధనలు పాటించాలి
- అభ్యర్థులు ఇబ్బందులు పడకుండా చూడాలి
- తగిన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలి
- వీసిలో టిఎస్‌పిఎస్‌సి చైర్మన్ మహేందర్‌రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో,మే 18 ప్రభాతవార్త:** జూన్ 9న జరగనున్న గ్రూప్ 1 ప్రిలిమినరీ ఎగ్జామ్‌కు అధికారులు పకడ్బందీగా ఏర్పాట్లు చేపట్టాలని టిఎస్‌పిఎస్‌సి చైర్మన్ మహేందర్‌రెడ్డి ఆదేశించారు. గ్రూప్ 1 ప్రిలిమినరీ ఎగ్జామ్‌కు సంబంధించిన ఏర్పాట్లపై శనివారం అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో టిఎస్‌పిఎస్‌సి చైర్మన్ మహేంరద్‌రెడ్డి విడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. మహబూబ్‌నగర్ సమీకృత కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ జి. రవినాయక్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్, అదనపు ఎస్పీ రాములు, జిల్లా రెవెన్యూ అధికారి కెవివి రవికుమార్ విడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా టిఎస్‌పిఎస్‌సి చైర్మన్ మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ పరీక్ష ప్రశాంతంగా పారదర్శకంగా జరిగేలా కలెక్టర్లు, ఎస్పీలు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎలాంటి తప్పిదాలు జరగకుండా చూసుకోవాలని,నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే మాత్రం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. పరీక్ష కేంద్రాల్లో అభ్యర్థులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా అన్ని వసతులు కల్పించాలని పేర్కొన్నారు. తగిన నిఘా వ్యవస్థను కూడా ఏర్పాటు చేసుకోవాలని, ఈ మేరకు సిసి కెమెరాలు అమర్చాలని సూచించారు. సెల్ ఫోన్‌లతో పాటు ఎలక్ట్రానిక్ సంబంధించిన వస్తువులను పరీక్ష కేంద్రంలోకి ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించవద్దని ఆదేశించారు. కలెక్టర్లు పోలీస్ శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఆయా పరీక్ష కేంద్రంలో తగిన బందోబస్తు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఓఎంఆర్ షీట్లు, ప్రశ్నా పత్రాలను ఆయా పోలీస్ హెడ్ క్వారటర్లలో తగిన బందోబస్తు మధ్య ఉంచాలని పేర్కొన్నారు.పరీక్ష కేంద్రాలకు వాటిని జాగ్రత్తగా తీసుకెళ్లాలని, పరీక్ష కంటే ముందు ఇన్ టైమ్‌లో చేరేలా చూడాలని సూచించారు. జూన్ 9న 10.30 గం.లనుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పరీక్ష జరుగుతుందని తెలిపారు. ఉదయం 9 గం.లనుండి అభ్యర్థులను కేంద్రాల్లోకి అనుమతించాలని, అభ్యర్థులను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని సూచించారు. అభ్యర్థులు,ఇన్విజిలేటర్లు సెల్‌ఫోన్లు తీసుకెళ్లకుండా ప్రత్యేక దృష్టి సారించాలని వివరించారు. పరీక్ష కేంద్రాల్లో కిటికీల వద్ద తగిన భద్రత సిబ్బందిని ఉంచాలని పేర్కొన్నారు. అదేవిధంగా ప్రహరీ గోడల వెంట చుట్టూరాతగిన నిఘా వ్యవస్థను ఏర్పాటు చేయాలని సూచించారు. పరీక్షలకు సంబంధించి ఎలాంటి మాస్ కాపీయింగ్, పేపర్ లీకేజీ జరగకుండా పకడ్బందీగా వ్యవహరించాలని తెలిపారు. రీజినల్ కో ఆర్డనేటర్లు, చీఫ్ సూపరింటెండెంట్లు పరీక్ష ముగిసే సమయం వరకు అప్రమత్తంగాఉండాలని ఆదేశించారు. పరీక్ష కేంద్రాల్లో విద్యుత్ సరఫరా నిరంతరాయంగా ఉండేలా చూసుకోవాలని, మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండేలా చూడాలని పేర్కొన్నారు. పలు జాగ్రత్తలపై అధికారులకు టిఎస్‌పిఎస్‌సి చైర్మన్ మహేందర్‌రెడ్డి దిశా నిర్దేశం చేశారు.



వీసిలో మాట్లాడుతున్న టిఎస్‌పిఎస్‌సి చైర్మన్ మహేందర్‌రెడ్డి

### సెల్‌ఫోన్‌లను అనుమతించవద్దు.. పక్కాగా ఏర్పాట్లు చేయండి

- మహబూబ్‌నగర్ జిల్లాలో 15199 మంది అభ్యర్థులు
- జిల్లా కలెక్టర్ జి. రవినాయక్

గ్రూప్ 1 ప్రిలిమినరీ ఎగ్జామ్ సందర్భంగా సెల్‌ఫోన్‌లను, ఎలక్ట్రానిక్ వస్తువులను పరీక్ష కేంద్రాల్లోనికి ఎట్టి పరిస్థితుల్లో అనుమతించొద్దని జిల్లా కలెక్టర్ జి. రవినాయక్ అధికారులను ఆదేశించారు. గ్రూప్ 1 పరీక్షల ఏర్పాట్లపై అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహబూబ్‌నగర్‌లో గ్రూప్ వన్ ప్రిలిమినరీ ఎగ్జామ్‌కు 36 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. జిల్లాలో మొత్తం 15199 మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నారని తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో అభ్యర్థులు ఇబ్బందులు పడకుండా అన్నిఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. పరీక్ష జరిగే రోజున ఉదయమే తగిన భద్రత మధ్య ఓఎంఆర్ షీట్లు, ప్రశ్నా పత్రాలను తరలించాలని పేర్కొన్నారు. జూన్ 9న 10.30 గం.ల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పరీక్ష జరుగుతుందని తెలిపారు. ఉదయం 9 గం.ల నుంచి అభ్యర్థులను పరీక్ష కేంద్రల్లోకి అనుమతించాలని, 10 గం.లకు పరీక్ష కేంద్రాల ప్రధాన గేట్లు మూసివేయాలని ఆదేశించారు. అభ్యర్థుల బయోమెట్రిక్ వెరిఫికేషన్ క్షుణ్ణంగా నిర్వహించాలని సూచించారు.ఎక్కడ ఎలాంటి తప్పిదాలు జరగకుండా అధికారులు చూసుకోవాలని, నిర్లక్ష్యంగా మాత్రం ఉండవద్దని పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాల్లో లైట్లు,ఫ్యాన్లు, తాగునీరు మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. మే 22న హైదరాబాద్‌లో బయోమెట్రిక్ పోలీస్ ఆఫీసర్లు, పోలీస్ నోడల్ ఆఫీసర్లకు శిక్షణ కార్యక్రమం ఉంటుందని చెప్పారు. పరీక్ష కేంద్రాల్లో గట్టి నిఘా వ్యవస్థను ఏర్పాటు చేయాలని సూచించారు. సిసి కెమెరాల పర్యవేక్షణలో పరీక్షలు ప్రశాంతంగా సాగేలా పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలని పేర్కొన్నారు. టిఎస్‌పిఎస్‌సినిబంధనలకు అనుగుణంగా పరీక్ష జరిగేలా చూడాలని తెలిపారు. దివ్యాంగులు అంద అభ్యర్థులకు ప్రత్యేక గదులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.అభ్యర్థులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. పరీక్ష ప్రశాంతంగా పారదర్శకంగా జరిగేలా ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, అదనపు ఎస్పీ రాములు, డిఆర్ఓ కెవివి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

**గద్వాల ప్రతినిధి మే 18 ప్రభాతవార్త :** జూన్ 9న గ్రూప్ -1 ప్రిలిమరీ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి పకడ్బందీగా నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ ఎం. మహేందర్‌రెడ్డి జిల్లా కలెక్టర్లు, సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం హైదరాబాద్ నుండి తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ ఎం. మహేందర్ రెడ్డి ఇతర సభ్యులతో కలిసి రాష్ట్ర వ్యాప్తంగా జూన్ 9న నిర్వహించు గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష ఏర్పాట్లపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో సమావేశంలో సమీకృత జిల్లా కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరం నుంచి జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్, అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీఎస్పీఎస్పీ చైర్మన్ ఎం.మహేందర్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం 563 గ్రూప్-1 పోస్టులకు ఫిబ్రవరిలో నోటిఫికేషన్ విడుదల చేసిందని,జూన్ 9న ప్రిలిమినరీ పరీక్ష పకడ్బందీగా నిర్వహించేందుకు అధికారులంతా సమన్వయంతో అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు.గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షకు దాదాపు 4 లక్షల పైగా అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారని,జూన్ 9న ప్రిలిమినరీ పరీక్షా కేంద్రాల్లో అభ్యర్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పరీక్షను పకడ్బందీగా, సజావుగా నిర్వహించేందుకు అన్ని అవసరమైనా ఏర్పాట్లను పరిశీలించి పూర్తి చేయాలని అన్నారు. గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష నిర్వహణలో గతంలో రెండు సార్లు పొరపాట్లు జరిగాయని, వాటిని పునరావృతం కాకుండా అప్రమత్తంగా ఉండాలని అన్నారు. పరీక్ష కేంద్రాలలో సంబంధిత అభ్యర్థులను సరిపడా అవసరమైన మేర వసతులు కల్పించాలని,ఫర్నిచర్ టాయిలెట్స్,త్రాగునీరు,నిరంతర విద్యుత్ సరఫరాఅయ్యే విధంగా చూడాలని తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ అమలు చేయాలని తెలిపారు.పరీక్షా కేంద్రానికి అభ్యర్థులు ఒక రోజు ముందుగా వెళ్లి పరీక్షా కేంద్రాన్ని ధృవీకరించుకోవాలని,బయో మెట్రిక్ హాజరు నమోదు దృష్ట్యా 9:00 గంటల నుండి పరీక్షా కేంద్రంలోకి అనుమతి ఉంటుందని , అభ్యర్థులు రెండు గంటలముందుగా వచ్చే విధంగా చూసుకోవాలని, ఎట్టి పరిస్థితుల్లో 10:00 తర్వాత పరీక్షా కేంద్రంలోకి అనుమతి ఉండదని, అభ్యర్థులు తమ అడ్మిట్ కార్డుతో పాటు గుర్తింపు కార్డు, బ్లూ/బ్లాక్ పాయింట్ పెన్ తీసుకొని రావాలని తెలిపారు. జిల్లాలోని పరీక్షా కేంద్రాలకు ఇంచార్జీలను నియమించాలని,జిల్లా అధికారులతో కూడిన ఫ్లయింగ్ స్క్వాడ్ సిద్ధం చేయాలని, పరీక్ష నిర్వహణకు అవసరమైన మేర సిబ్బందిని నియమించాలని కలెక్టర్‌లకు సూచించారు. అభ్యర్థుల అవసరాల మేరకు అదనపు బస్సులు ఆ రోడ్డులలో నడిపే విధంగా ఆర్టిసి అధికారులతో సమన్వయం చేసుకోవాలని ఆయన సూచించారు. అభ్యర్థుల బయోమెట్రిక్ అటెండెన్స్ తీసుకునేందుకు వీలుగా అవసరమైన మేర రిజిస్ట్రేషన్ కౌంటర్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి.ఎం సంతోష్ మాట్లాడుతూ ,జిల్లాలో 5231 మంది అభ్యర్థుల కోసం 14 పరీక్షా కేంద్రాలను సిద్ధం చేశామని,సి.సి కెమెరాల ఏర్పాటుతో పాటు ,పరీక్షా సజావుగా నిర్వహించేందుగా లైజన్ అధికారులు,చీఫ్ సూపరింటెండెంట్ లను ఏర్పాటు చేశామని తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో అభ్యర్థులకు అవసరమైన మౌలిక వసతుల కల్పించడం జరుతుందని తెలియజేసినారు. ఎలాంటి అసౌకర్యం జరగకుండా పరీక్షలను విజయవంతంగా నిర్వహిస్తామని అన్నారు.



వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్,అదనపు కలెక్టర్, అధికారులు

# అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

◆ వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

**వనపర్తి ప్రతినిధి మే 18 ప్రభాతవార్త:** ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. శనివారం మధ్యాహ్నం ఐడిఓసి లోని కాన్ఫరెన్స్ హాల్లో ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణకై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మీ 24 నుండి ప్రారంభమయ్యే అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలను పగడ్బందీగా నిర్వహించేందుకు సంబంధిత అధికారులు తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలని ఆదేశించారు. స్ట్రాంగ్ రూమ్ వద్ద పోలీస్ భద్రత, బందోబస్తు ఏర్పాటు చేయాలని అడిషనల్ ఎస్పీ రామదాసు తేజావత్ ను సూచించారు. పరీక్షల సమయంలో నిరంతర విద్యుత్, సమయానికి ఆర్టిసి బస్సులు నడపాలని సూచించారు.ప్రతి పరీక్ష కేంద్రం వద్ద మౌలిక వసతులతో పాటు ప్రథమ చికిత్స కిట్ల తో ఏ ఎన్ .యం ఆశా వర్కర్లను నియమించాలని వైద్య అధికారిని ఆదేశించారు. పరీక్షలు జరుగనున్న ప్రాంతంలో 144 సెక్షన్ అమలు చేసే విధంగా తహసిల్దార్లు చర్యలు తీసుకోవాలని,జిరాక్స్ సెంటర్లు మూసి ఉంచెవిధంగా చూడాలన్నారు.అన్ని పరీక్షా కేంద్రాల్లో సి.సి టి.వి కెమెరాలు ఉండే విధంగా చూడాలని అవసరమైన చోట స్క్రైబ్‌లను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి సి. మద్దిలేటి మాట్లాడుతూ మే24 నుండి జూన్ 3 వరకు నిర్వహించనున్న ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల్లో వనపర్తి జిల్లా నుండి 6134 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని తెలిపారు.ఇందులో మొదటి సంవత్సరం విద్యార్థులు 3978 ఉండగా ద్వితీయ సంవత్సరం 2156 విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. ఉదయం 9 నుండి 12:00 వరకు మొదటి సంవత్సరం ,మధ్యాహ్నం 2:30 నుండి 5:30 వరకు ద్వితీయ సంవత్సరం పరీక్షలు ఉంటాయని వివరించారు.అదనపు కలెక్టర్ రెవెన్యూ యం. నగేష్, అదనపు ఎస్పీ రామదాసు తేజావత్, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి జయచంద్ర మోహన్,తహసిల్దార్ కిషన్ నాయక్, డి.యం ఆర్టిసీ తో పాటు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.




ఐడిఓసిలోని కాన్ఫరెన్స్ హాల్లో అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

# ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి

**వర్షాలను దృష్టిలో ఉంచుకొని కొనుగోలు కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించాలి : అదనపు కలెక్టర్ కే.సీతారామారావు**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మే 18 ప్రభాతవార్త:** వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు లేకుండా సేకరించాలని నాగర్ కర్నూల్ రెవెన్యూ అదనపు కలెక్టర్ కే.సీతా రామారావు సూచించారు. శనివారం కొల్లాపూర్, మాచినేనిపల్లి, పెంట్లవెల్లిలో పలు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలను దృష్టిలో ఉంచుకొని కొనుగోలు కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించాలని సూచించారు. టార్పా లిన్లు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. వడ్లను పూర్తిగా ఎండబెట్టిన కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చేలా రైతులకు సూచించాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు చేరే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ధాన్యం తడవకుండా అవసరమైన టార్పాలిన్లను రైతులకు అందుబాటులో ఉంచాలన్నారు. గన్నీ బ్యాగుల కొరత లేకుండా ఎప్పటికప్పుడు అధికారులను సంప్రదించిగన్నీ బ్యాగులను సమకూర్చుకోవాలన్నారు. రైతులు వాతావరణ పరిస్థితులను అంచనా వేస్తూ ధాన్యాన్ని కేంద్రాలకు తీసుకొని రావాలన్నారు. 17శాతం తేమ ఉన్నవరి ధాన్యాన్నివెంటనే కొనుగోలు చేసిలారీల ద్వారా మిల్లులకు తరలించాలని సూచించారు. ఆయన వెంట తహసీల్దార్లు, ఇతర అధికారులు తదితరులు ఉన్నారు.



రైతులు, అధికారులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ కే.సీతారామారావు



రైతులు తీసుకొచ్చిన వరిని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ కే.సీతారామారావు

# వరి కొనుగోలు వేగవంతం చేయాలి

డిఎస్ఓ స్వామి కుమార్



కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న దృశ్యం

**తెల్కపల్లి,మే 18 ప్రభాతవార్త:** వరి కొనుగోలు వేగవంతం చేసి రైతులు తెచ్చిన అన్ని వడ్లను కొనుగోలు చేయాలని డిఎస్ఓ స్వామి కుమార్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌లో ఐకెపి ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు. వడ్ల తేమశాతం 14 ఉండేలా చూసుకుని కొనుగోలు చేయాలని తెలిపారు. మాయిచ్చర్ మీటర్ చూడగా తేమశాతం 18,19 వస్తున్నాయి. మరొక రైతువి తేమశాతం చూడగా 45 శాతం రావడం జరిగిందని వర్షం వచ్చే సూచన ఉండడంతో రైతులు జాగ్రత్తగా వరిధాన్యం తడవకుండా కవర్ల ద్వారా కప్పి జాగ్రత్తలు పాటించి కొనుగోలు చేయాల్సిందిగా సంబంధిత ఇంఛార్జిలకు సూచించారు. ఏపీఎం నిరంజన్ మాట్లాడుతూ ఇప్పటివరకు మండల పరిధిలోని ఐకెపి కేంద్రాలలో పెద్దూరు, గట్టునెల్లికుదురు, నడిగడ్డ, తెల్కపల్లి తదితర గ్రామాల్లోని నాలుగు కేంద్రాల్లో మొత్తం410 బస్తాల ద్వారా 1604 క్వింటాళ్ల వరిధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు తెలిపారు. ఇంకా కొనుగోలు కేంద్రానికి తీసుకొచ్చే రైతులు పూర్తిగా తేమశాతం 14 ఉంటే తీసుకుని రావాలని డిసిఓ తెలిపారు. కార్యక్రమంలో తహసిల్దార్ పాండునాయక్, ఎపిఎంలు బి. నిరంజన్, ప్రభాకర్,సిసి నరసింహ, విఓఎ ఫర్హాద్ బేగం, రైతులు తిరుపతయ్య, కేశవులు పాల్గొన్నారు.

# ట్రాక్టర్‌ను ఢీకొట్టి వ్యక్తి మృతి

## నవాబ్‌పేట మండలం గురుకుంట సమీపంలో ఘటన

**మహబూబ్‌నగర్ బ్యూరో,మే 18 ప్రభాతవార్త:** ట్రాక్టర్ ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన నవాబ్‌పేట మండలంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే నవాబ్‌పేట మండల కేంద్రం నుంచి మోటార్ సైకిల్‌పై గుర్తు తెలియని వ్యక్తి గురుకుంట గ్రామానికి వెళ్తున్న క్రమంలో అతి వేగంగా వెళుతూ కారును ఓవర్ టేక్ చేయబోయి ఎదురుగా వస్తున్న ట్రాక్టర్‌ను ఢీ కొట్టాడు. ఈ ఘటనలో బైక్‌పై ఉన్న వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు రాజాపూర్ మండలానికి చెంది వ్యక్తిగా స్థానికులు భావిస్తున్నారు. ఘటన జరిగిన స్థలానికి హుటాహుటిన పోలీసులు చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మహబూబ్‌నగర్ ఆసుపత్రికి తరలించారు.

## ఘనంగా కన్యకా పరమేశ్వరి జయంతి ఉత్సవాలు



వృద్ధులకు నిత్యావసరాలు పంపిణీ చేస్తున్న సభ్యులు

**జడ్చర్ల,మే 18 ప్రభాతవార్త :** ఉమెన్ డెవలప్‌మంట్ సొసైటీ ఆధ్వర్యంలో బాదేపల్లి పట్టణంలో సకల దేవతల ఆలయంలో అమ్మవారి ఉత్సవాలలో భాగంగా శనివారం కన్యకా పరమేశ్వరి అమ్మవారికి పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే ఉమెన్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో వస్త్రాలు సమర్పించారు. అలాగే అమ్మవారి జయంతి సందర్భంగా వృద్ధులకు బియ్యం, నిత్యావసరాలు, దుస్తువులు పంపిణీ చేశారు. నిర్వాహకులు మాట్లాడుతూ ప్రతి వ్యక్తిలో భక్తి భావన సేవాగుణము సమాజ సేవలో అలవర్చుకోవాలని కోరారు. తోచిన సహాయం చేయడంలో మానవసేవే మాధవసేవ అని కోరారు. కార్యక్రమంలో ఉమెన్ డెవలప్‌మెంట్ సొసైటీ అధ్యక్షురాలు బాలమణి, గోపాల్‌గౌడ్, సంస్కార భారతి సభ్యుడు గోనెల రాధాకృష్ణ, పూజారి మహిళలు పాల్గొన్నారు.

## వరి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన డిసిఎస్ఒ



తేమ శాతంపై అవగాహన కల్పిస్తున్న డిసిఎస్ఓ స్వామికుమార్

**ఉప్పునుంతల,మే 18 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఉప్పునుంతల కట్లబండ సమీపంలో పిఎసిఎస్ వారి ఆధ్వర్యంలో కొనుగోలు చేస్తున్న వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని నాగర్‌కర్నూల్ జిల్లా డిఇఎస్ఓ స్వామి కుమార్ శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా రైతులకు పలు సూచనలు అందిస్తూ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకుని వచ్చే ముందు ఆరబెట్టుకొని రావడంతో సరైన తేమశాతం వస్తుందని ఆయన సూచించారు. నాణ్యత గల వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకొని వచ్చిన వెంటనే రైతుల పట్టా పాస్ పుస్తకం, బ్యాంక్ అకౌంట్, ఆధార్ కార్డు, వరి కొనుగోలు టోకెన్ కొనుగోలు కేంద్రం వద్ద ఉన్న ఇంఛార్జికి ఇచ్చి సహకరించాలని సూచించారు. డిసిఎస్ఓతో పాటు స్థానిక తహసిల్దార్ శ్రీకాంత్, పిఎసిఎస్ సీఈఓ కొత్త రవిందర్‌రావు, రైతులు ఉన్నారు.

## ఉపాధి కూలీలకు రోజుకు రూ. 600 చెల్లించాలి



ఉపాధి కూలీల సమస్యలు అడిగి తెలుసుకుంటున్న వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు

**ఉప్పునుంతల,మే18 ప్రభాతవార్త:** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పని చేస్తున్న కూలీలకు రోజుకు రూ. 600ల చొప్పున చెల్లించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చింతల నాగరాజు డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని వెల్టూరు గ్రామంలో పని చేస్తున్న ఉపాధి కూలీల వద్దకు వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఇటీవల ఉపాధి కూలీలకు రోజు వేతనం కింద 300 నిర్వహిస్తే అమల్లో మారతం 180కి మించి రావడం లేదని కూలీలు పేర్కొన్నట్లు ఆయన వివరించారు. అదేవిధంగా ఉపాధి కూలీలకు సమ్మర్ అలవెన్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉపాధి కూలీలకు వంద రోజుల నుంచి 200ల పనిదినాలు పెంచాలని డిమాండ్ చేశారు. ఉపాధి కూలీలకు పెండింగ్‌లో ఉన్న డబ్బులు వెంటనే చెల్లించాలని ఆయన కోరారు. ఆయనతో పాటు ప్రహ్లాద్, సాలయ్య, రవి, నారయ్య, శ్రీను, రాములు తదితరులు ఉన్నారు.

## రూ.2419 ధర పలికిన సోన

**దేవరకద్ర,మే 18 ప్రభాతవార్త:** దేవరకద్ర వ్యవసాయమార్కెట్ యార్డుకు శనివారం రైతులు 193 కింటాళ్ళ సోన(ఆర్ఎన్ఆర్) ధాన్యాన్ని విక్రయానికి తీసుకవచ్చారు. వీటికి అత్యధికంగా కింటాల్‌కు రూ.2419 ధర పలికింది. అతి తక్కువగా రూ.2000 ధర పలికినట్లు మార్కెట్ అధికారులు తెలిపారు.

## నామకరణ మహోత్సవ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దంపతులు



**గద్వాల ప్రతినిధి మే 18 ప్రభాతవార్త:** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని 8వ వార్డ్ కౌన్సిలర్ జయమ్మ ,కోటేష్ కుమార్తె ప్రియాంక, రంగస్వామి కూతురి నామకరణ మహోత్సవ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దంపతులు బి.యస్ కళావతి కేశవ్ హాజరై చిన్నారికి, తల్లిదండ్రులకు అక్షింతలు వేసి ఆశీర్వదించి నిండు నూరేళ్ల సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని దీవించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ శ్రీను, పూడూరుకృష్ణ ,మహేష్ ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు స్వామినాయుడు రంజిత్ కుమార్, నాగులుయాదవ్, జనార్ధన్ రెడ్డి, జనార్ధన్ రాంచందర్, కుమ్మరిరాము, బోయశంకర్ , వడ్డేకృష్ణ ,యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బ్రహ్మంగారి ఆరాధన

**వెల్దండ, మే18 ప్రభాతవార్త:** ప్రపంచానికి కాలజ్ఞానం అందించిన పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి జీవ సమాధి అయిన సందర్భంగా ప్రతి యేటా వెల్దండ మండల కేంద్రంలోని బ్రహ్మగిరి దేవాలయంలో ఆరాధన మహోత్సవాలను విశ్వబ్రాహ్మణ సోదరులు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఆరాధన ఉత్సవాల్లో భాగంగా శనివారం బ్రహ్మగిరి దేవాలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో హోమాలు నిర్వహించి భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో అన్నదానం కృష్ణయ్యచారి సావిత్రమ్మ, మిర్యాల రాజయ్య పద్మమ్మ, వెల్దండఅంజయ్యాచారి, వెల్దండ రామకృష్ణచారి, జంగాచారి, గెల్వాలాచారి, రాఘవాచారి, చెన్నయ్యచారి, శ్రీశైలం చారి, రామాచారి, ప్రసాద్‌చారి, శ్రీనివాసాచారి, రమేష్‌చారి, జగన్‌చారి, పురుషోత్తంచారి, అరవింద్‌చారి, విజయేంద్రచారి, భక్తులు క్యాసారపు వెంకటయ్య, భయ్య మల్లయ్య, మట్ట నాగయ్యగౌడ్, కృష్ణయ్యగౌడ్, తానేష్‌తో పాటు తదితరులు ఉన్నారు.



# ఘనంగా వాసవీమాత అమ్మవారి జయంతి వేడుకలు

- వైభవంగా అమ్మవారికి సుగంధద్రవ్యాలతో మాలధారణ, కుంకుమార్చన పూజ
- అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు

**దేవరకద్ర,మే 18 ప్రభాతవార్త:** దేవరకద్రలో కొలువుదీరిన ఆర్యవైశ్యుల ఆరాధ్యదేవత శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరిమాత అమ్మవారి జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏడాది అమ్మవారి జయంతి వేడుకలను నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. అందులో భాగంగానే ఈ ఏడాది కూడ అమ్మవారి జయంతి వేడుకలను సాంప్రదాయరీతిలో నిర్వహించారు. దేవాలయంలో అర్చకుడు హరిశంకరశర్మ అధ్వర్యంలో కలశపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. కళశాలతో అభిషేక కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే మాలధారణ కార్యమ్రాన్ని కూడ కన్నులపండువలా నిర్వహించారు. అమ్మవారికి సాంప్రదాయరీతిలో ఒడిబియ్యం కార్యక్రమాన్ని నిర్వహించారు. 26 దేవాలయాలను దర్శించుకొని వచ్చి 27వ దేవాలయమైన దేవరక ద్ర వాసవిమాత ఆలయంలో సుగంధద్రవ్యాలతో అమ్మవారికి మాలధారణ పూజా కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలతో పాటు స్థానిక అర్యవైశ్యులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

**అమ్మవారికి సుగంధద్రవ్యాలతో మాలధారణ:** శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి మాత అమ్మవారికి జయంతి వేడుకల సందర్భంగా శనివారం అమ్మవారికి





సుగంధద్రవ్యాల మాలల అలంకరణలో అమ్మవారి ఉత్సవ విగ్రహం



అమ్మవారి సుగంధద్రవ్యాల మాలలకు పూజలు చేస్తున్న భక్తులు

ప్రత్యేక నైవేధ్య కార్యక్రమాన్ని నిర్వహించారు. హారతుల కార్యక్రమం నిర్వహించారు. అర్చకుడు హరిశంకరశర్మ అధ్వర్యంలో అమ్మవారికి మహామంగళహారతి, తీర్థప్రసాదవితరణ కార్యక్రమాలను నిర్వహించారు. అలాగే గోధుమపిండితో దీపాలంకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఊయలసేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళలు కుంకుమార్చన పూజా కార్యక్రమాన్ని 108 మహిళలతో నిర్వహించారు. భక్తులకు టిఫిన్ సౌకర్యాన్ని కల్పించారు. ఈకార్యక్రమానికి స్థానిక ఆర్యవైశ్యులు అధికసంఖ్యలో హాజరయ్యారు. జయంతి సందర్భంగా అమ్మవారి మూల విగ్రహాన్ని రకరకాల పూలు, సుగంధద్రవ్యాలమాలలతో, వివిధ ఆభరణాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. దీంతో అమ్మవారు అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. దేవస్థానాన్ని రంగుర ంగుల విధ్యుత్‌బల్బులతో శోభాయమానం గా ఆలంకరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కమిటీ అధ్యక్షుడు కల్వ కన్నయ్యశెట్టి, మహిళాసంఘం అధ్యక్షురాలు గుద్దేటి మంజులరాణీ, జిల్లా విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు గుద్దేటి చంద్రయ్యలతో పాటు స్థానిక ఆర్యవైశ్యులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరి జయంతి మహోత్సవాలు

**గద్వాల ప్రతినిధి మే 18 ప్రభాతవార్త:** శనివారం ఉదయము అధ్యక్షులు ఆలూరు బిలకంటి రాము త్స వమూర్తులను ఊరేగింపుగా రాజ వీధిలోగల శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయానికి తీసుకురావడం జరిగింది. అనంతరం ద్వజరోహణ అధ్యక్షులు ఆలూరు బిలకంటి రాము రాధిక దంపతులు, ప్రధాన కార్యదర్శి కౌన్సిలర్ నరహరి శ్రీనివాసులు , బిలకంటి సురేష్ కుమార దంపతులు పంచామృత అభిషేకం చేయడం జరిగింది. అభిషేకం గద్వాల ఆర్యవైశ్యులు, క్షీరాభిషేకంలో అందరూ పాల్గొన్నారు.





కన్యకా పరమేశ్వరి జయంతి మహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న ఆర్యవైశ్యులు

తదనంతరం కన్యలకు కన్యక పూజ చేయడం జరిగింది తదుపరి వాసవి వ్రతం జోషి నరేష్ ఆచార్యులు నిర్వహించారు. తదుపరి 108 ఆర్య వైశ్యులు మహిళలకు దేవాలయం నుండి బియ్యం పెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో అన్ని ఆర్యవైశ్య సంఘాల అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు, గద్వాల ఆర్యవైశ్యులు మహిళలు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవు

- జిల్లా వ్యవసాయ అధికారి చంద్రశేఖర్

**అమరచింత మే18 ప్రభాతవార్త:** రైతులకు ఎరువుల దుకాణ యజమానులు నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవని జిల్లా వ్యవసాయ అధికారి చంద్రశేఖర్ హెచ్చరించారు. శనివారం అమరచింత మండల పరిధిలోని నాగర్‌కర్నూల్ గ్రామంలో ఎరువుల దుకాణాలలో ఎరువులను, విత్తనాలను, రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వానాకాలంలో రైతులు అధికారులు సూచనల మేరకు విత్తనాలను, ఎరువులను కొనుగోలు చేయాలని ఆయన రైతులను కోరారు. అలాగే వర్షాకాలంలో వివిధ కంపెనీల నుండి గ్రామాలకు వచ్చే వారి నుండి విత్తనాలు, పురుగుల మందులు కొనుగోలు చేయరాదని ఆయన రైతులను కోరారు. గ్రామాలలో రైతులకు నకిలీ విత్తనాలు అమ్ముతున్న వారిని గుర్తించి వ్యవసాయ అధికారులకు సమాచారం ఇవ్వాలని ఆయన రైతులను కోరారు. వర్షాకాలంలో వేసుకున్న పంటలకు వ్యవసాయ అధికారులు



ఎరువుల దుకాణాలను తనిఖీ నిర్వహిస్తున్న వ్యవసాయ అధికారులు

సూచనలు తప్పకుండా రైతులు పాటించాలని ఆయన రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వినయ్‌కుమార్, మండల ఏఈఓ, రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న మార్కండేయ విలాసం వీధి నాటకం

**జడ్చర్ల, మే 18 ప్రభాతవార్త :** జడ్చర్ల మండల పరిధిలోని బూరుగుపల్లి గ్రామంలో శ్రీకృష్ణ కళామండలి గ్రామ కమిటీ అధ్యక్షులు పంతులు గోరంట్ల మల్లేష్ అధ్యక్షతన ప్రదర్శించిన చిరుతల శ్రీ మార్కండేయ విలాసం అందరిని ఆకట్టుకున్నది. ఈ సందర్భంగా నాటకాన్ని వీక్షించిన రాష్ట్ర సంగీత నాటక అకాడమి మాజీ చైర్మన్ బాద్మి శివకుమార్ కళాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ టివి సీరియల్స్, చరవాణి, ప్రస్తుతం ప్రజా జీవితంలో ఒకభాగం అయ్యాయని ప్రాచీన కళలు అంతరించిపోతున్న తరుణంలో ఈ మధ్య కాలంలో గ్రామీణ జానపద కళలలకు ఊపిరి



కళాకారులను అభినందిస్తున్న బాద్మి శివకుమార్



నాటకాన్ని తిలకిస్తున్న ప్రజలు

పోస్తున్న బూర్గుపల్లి గ్రామానికి చెందిన కళాకారులను, ప్రోత్స హిస్తున్న ప్రజలను అభినందించారు. అనంతరం కళాకారుల కోరిక మేరకు వేదికపై, మాయల ఫకీర్ పాత్రధారి మాటలను వేదికపై పలికి ప్రజలను ఆనందింపజేశారు. కార్యక్రమంలో బిసిసేన రాష్ట్ర అధ్యక్షులు బూగురుపల్లి కృష్ణ యాదవ్, పంతులు గోరంట్ల మల్లేష్, మాజీ ఇంఛార్జి, సర్పంచ్ కృష్ణకుమార్, గొడుగు శంకరయ్య, పెద్ద నరసింహులు, గోరంట రామకొండ, కలకోటి వెంకటేష్, రామచంద్రయ్య, చెన్నకేశవులు, రామస్వామి, దుర్గయ్య పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో వాసవీమాత జయంతి మహోత్సవం

**కల్వకుర్తి, మే 18 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలోని శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి దేవాలయంలో శనివారం వాసవీమాత జయంతి మహోత్సవం భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. వైశాఖ శుద్ద దశమిని పురస్కరించుకొని అమ్మవారి జయంతి ఉత్సవాలను ప్రతి ఏటా పట్టణంలోని కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఘనంగా నిర్వహిస్తుంటారు. జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని వాసవీ కన్యకా పరమేశ్వరి దేవాలయ ట్రస్ట్ చైర్మన్ జూలూరి రమేష్‌బాబు ఆధ్వర్యంలో వేకువజామున ఆలయంలో వాసవీమాత అభిషేకం, గీతా పారాయణం,





ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

హనుమన్‌చాలీసా, పల్లకి సేవ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఆలయంలో వాసవీమాత పారాయణ పఠనం, డోలారోహణ కార్యక్రమాన్ని భక్తుల ఆధ్వర్యంలో అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఉత్సవాలకు మహిళలు పెద్ద ఎత్తున హజరై ఉత్సవాల్లో నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో పాల్గొ న్నారు. అనంతరం ఆలయంలో భక్తులకు ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి చిగుళ్లపల్లి శ్రీధర్, కోశాధికారి శివ్వ జగదీశ్వర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ గంప శ్రీనివాస్, వాసవీక్లబ్ అధ్యక్షులు శ్రీనివాస్, కార్యదర్శి ఆంజనేయులు, కోశాధికారి అశోక్, అవోపా అధ్యక్షులు సతీష్‌గుప్త తదితరులు ఉన్నారు.

## తెలంగాణ ఎఫ్‌సెట్ ఫలితాలలో ఆర్.హర్షిత శాలినికి 268వ ర్యాంకు



**ఇటిక్యాల మే18 ప్రభాతవార్త:** తెలంగాణలో శనివారం జేఎన్‌టియు విద్యా శాఖ అధికారుల ఆధ్వర్యంలో విడుదల చేసిన ఎఫ్‌సెట్ ఫలితాలలో తెలం గాణలో ఆర్.హర్షితా శాలిని 268వ ర్యాంకు సాధించినట్లు విద్యార్థిని తండ్రి ఆర్.రమేశ్‌కుమార్ తెలిపారు. జేఎంటీయూ ఆధ్వర్యంలో ఈ నెల 7 నుండి 11వ తేది వరకు జరిగిన ఎఫ్‌సెట్‌లో ఇంజనీరింగ్ అగ్రికల్చర్ ఫార్మసీ లకు సంబంధించిన జరిగిన పరీక్షల ఫలితాలు శనివారం విద్యాశాఖ అధికారులు విడుదల చేశారు. ఈ ఫలితాలలో జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రానికి చెందిన ఆర్.హర్షితా షాలిని తెలంగాణలో 268వ ర్యాంకు సాధించారు. ఈ విద్యార్థిని వట్టెం జవహర్ నవోదయ విద్యాలయంలో 6నుండి10వ తరగతి వరకు విద్యాభ్యాసం కొనసాగించి ఇంటర్మీడియట్ హైదరాబాదులోని ప్రైవేట్ జూనియర్ కళాశాలలో విద్యాభ్యాసం చేసింది. 268 ర్యాంకు సాధిం చిన ఆర్.హర్షితా శాలిని విద్యార్థిని తండ్రి చిట్యాల మండలంలోని మొగలి రావల్ చెరువు గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమికపాఠశాలలో ఆర్.రమేశ్ కుమార్ ప్రధానోపాధ్యాయునిగా పని చేస్తున్నారు. తమ కూతురు ఎఫ్‌సెట్ ఫలితాలలో తెలంగాణలో మంచి ర్యాంకుసాధించడంతో అభినందించారు. అలాగే శ్రేయోభిలాషులు బంధువులు విద్యార్థినిని అభినందించారు.

## ఎంఈఓగా బాధ్యతలు స్వీకరించిన సురేష్



**మల్దకల్ మే 18 ప్రభాతవార్త:** మల్దకల్ మండల ఎంఈఓ గా సురేష్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంఈఓగా బాధ్యతలు స్వీకరించినందుకు సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారం చేస్తా నని అన్నారు. విధి నిర్వహణలో భాగంగా నిత్యం ప్రభుత్వ పాఠశాలను పర్య వేక్షిస్తానని అన్నారు. అనంతరం వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఎంఈఓ కార్యాలయ సిబ్బంది తదితరులు అభినందనలు తెలిపారు.

## ఘనంగా వాసవీమాత కన్యకా పరమేశ్వరి జయంతి వేడుకలు



ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఆర్యవైశ్య మహాసభ నేతలు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మే 18 ప్రభాతవార్త:** శ్రీశైల పుణ్యక్షేత్రంలోని వాసవీ కన్యకా పరమేశ్వరి దేవాలయంలో శనివారం నిర్వహించిన కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి వేడుకల్లో ఆలయ కమిటీ ఆహ్వాన మేరకు రాష్ట్ర ఆర్య వైశ్య మహాసభ విద్యాకమిటీ చైర్మన్, మల్లిఖార్జున్ అన్నసత్ర చైర్మన్ మిడిదొడ్డి శ్యాంసుందర్, నాగర్‌కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, రాష్ట్ర నాయకులు బలుస శ్రీరాములు ఆధ్వర్యంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆర్యవైశ్య మహాసభ సభ్యులను ఆలయ అర్చకులు, కమిటీ సభ్యులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. అంతకు ముందు శ్రీశైల మల్లిఖార్జున స్వామిని ప్రత్యేక స్పర్శ దర్శనం చేసుకున్నారు. కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రధాన కార్యదర్శి కలిమిచెర్ల రమేష్, వెల్దండ, వంగూరు మండలాల సంఘం అధ్యక్షులు ఉప్పు ఆంజనేయులు, మేడిశెట్టి సురేష్ తదితరులు ఉన్నారు.

## జోగులాంబ, బీచుపల్లి ఆలయాలలో పూజలు చేసిన కేంద్ర ప్రభుత్వ అదనపు డైరెక్టర్



బీచుపల్లి ఆంజనేయస్వామి ఆలయ సన్నిధిలో కేంద్ర ప్రభుత్వ అదనపు డైరెక్టర్ డాక్టర్ సంతోష్ కుమార్ పాండే

**ఇటిక్యాల మే 18 ప్రభాతవార్త :** అలంపూర్ పట్టణంలో వెలసిన ఐదవ శక్తి పీఠం జోగులాంబ అమ్మవారిని కేంద్ర ప్రభుత్వం అదనపు డైరెక్టర్ డాక్టర్ సంతోష్ కుమార్ పాండే దర్శించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు చేయించారు. అలాగే మండల పరిధిలోని బీచుపల్లి ఆంజనేయస్వామి ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికి ఆలయ అర్చకులు ఆలయంలో ప్రత్యేక పూజలు చేయించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శనైశ్చరస్వామికి తిలతైల అభిషేక పూజలు




శనైశ్చరస్వామికి పూజలు నిర్వహిస్తున్న భక్తులు

**బిజినేపల్లి,మే 18 ప్రభాతవార్త:** నంది వడ్డెమాన్ గ్రామంలో వైశాఖమాసం శనివారం దశమినాడు శ్రీసార్ధాసప్త జేష్టమాత సమేత శనేశ్వర స్వామికి ప్రత్యే కంగా తిల తైలాభిషేకాలు, పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు డా. గవ్వమఠం విశ్వనాథ శాస్త్రి మాట్లాడుతూ ఈ క్రోధి నామ సంవత్సరంలో శనీశ్వర స్వామి మంత్రిగా వ్యవహరిస్తున్నాడని ఈ వైశాఖ మాసంలో శనేశ్వర స్వామికి, పరమశివునికి పూజలు చేయడం విశేష పుణ్య ఫలితం అన్నారు. భక్తుల జన్మరిత్యా, గోచారరిత్యా అర్ధాష్టమ శని, అష్టమ శని, ఏలినాటి శనిగ్రహ దోషాలు తొలగుటకు, శనిగ్రహ శాంతి కొరకు శనేశ్వర స్వామినినువ్వులనూనె, జిల్లెడు పూలు, జమ్మి ఆకులతో పూజించాలని తెలిపారు. బ్రహ్మసూత్రం గల పరమశివునికి ఈరోజు భక్తులచే రుద్రాభిషేక పూజలు, అర్చ నలు ప్రత్యేకంగా నిర్వహించినట్లు ఆయన తెలిపారు. గణపతి, నందీశ్వరస్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గోపాలరావు, గ్రామ ఆలయ కమిటి సభ్యులు వీరశేఖర్, ప్రభాకర్, పుల్లయ్య, ఆలయ అర్చకులు గవ్వమఠం శాంతికుమార్, ఉమామహేశ్వర్, జయంత్, సాయిసృజన్, సిబ్బంది గోపాల్‌రెడ్డి, భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి ఫుట్‌బాల్ పోటీలకు ఎంపికైన జక్లేర్ శ్రీలత

### ఆర్థిక సహాయం అందజేసిన బికెఆర్ ఫౌండేషన్ అధినేత తల్లిదండ్రులు

**మక్తల్,మే 18 ప్రభాతవార్త:** మక్తల్ మండలం జక్లేర్ గ్రామానికి చెందిన శ్రీలత అనే అమ్మాయి జాతీయస్థాయి ఫుట్‌బాల్ పోటీలకు ఎంపికైన సందర్భంగా ఆ అమ్మాయిని మనస్ఫూర్తిగా అభినందిస్తూ పోటీలలో పాల్గొనేందుకు అయ్యే ఖర్చు, ఫీజు మొత్తాన్ని బికెఆర్ ఫౌండేషన్ తరపున, బికెఆర్ ఫౌండేషన్ అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ నేత బాలకృష్ణారెడ్డి తరపున వారి తల్లిదండ్రుల చేతుల మీదుగా అందించడం జరిగింది. సహాయం అందించిన బికెఆర్ ఫౌండేషన్ వారిని గ్రామస్తులు, తల్లిదండ్రులు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలిపారు. ఈసందర్భంగా ఫౌండేషన్ అధ్యక్షులు బాలకృష్ణారెడ్డి, పాత్రికేయ మిత్రులతో మాట్లాడుతూ వెనకబడిన ప్రాంతమైన మన ప్రాంతం నుంచి ఇలాంటి మట్టిలో మాణిక్యాలకు తనవంతు సహాయం ఎల్లప్పుడూ అందిస్తానని తెలియజేయడం జరిగింది.



## విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో షాప్ దగ్ధం



షార్ట్ సర్క్యూట్‌కు దగ్ధమైన షాపు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మే 18 ప్రభాతవార్త:** విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో మంటలు చెలరేగి షాప్ దగ్దమైన సంఘటన శనివారం జిల్లా కేంద్రంలో చోటు చేసుకుంది. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని మల్లిఖార్జున ఎంటర్ ప్రైజెస్‌లో శనివారం తెల్లవారుజామున 3 గంటల ప్రాంతంలో షాప్‌లో షార్ట్ సర్క్యూట్ జరగడంతో ఒక్కసారిగా మంటలు చేలరేగడంతో షాప్‌లో ఉన్న ఏసీలు, ఫ్రీజ్జులు, వాషింగ్ మిషన్లు, ఎల్‌ఈడీ టీవీలతో పాటు పలు ఎలక్ట్రానిక్ వస్తువులు పూర్తిగా దగ్దమయ్యాయని షాప్ నిర్వాహకులు తెలిపారు. షాపు యజమానులు వచ్చి చూసే సరికి పూర్తి నష్టం జరిగిందన్నారు.

## బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం



మృతుల కుటుంబాలను పరామర్శిస్తున్న కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్

**కల్వకుర్తి, మే 18 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలోని బాల్‌రాంనగర్ కాలనీకి చెందిన బత్తిని తిరుపతిరెడ్డి, సంజాపూర్ గ్రామానికి చెందిన దొడ్ల సుమతమ్మలు అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. విషయం తెలుసుకున్న కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చిమ్ముల శ్రీకాంత్‌రెడ్డిలు మృతుల కుటుంబాలను పరామర్శించి మనోధైర్యం కల్పించారు. ఒక్కో కుటుంబానికి రూ.5వేల ఆర్థిక సహాయం అందించారు. మృతుల కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ అన్ని వేళల అండగ ఉంటుందని భరోసానిచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ పట్టివేత

**కెటిదొడ్డి,మే18 ప్రభాతవార్త:** మండల పరిధిలో శనివారం తెల్లవారుజామున బల్గెర గ్రామం నుంచి ఇసుక ట్రాక్టర్‌తో మల్లాపురం తండా సమీపంలో ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా వస్తున్న ఇసుకను తరలిస్తుండగా ట్రాక్టర్‌ను పట్టుకొని కెటిదొడ్డి పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు ఎస్సై శ్రీనివాసరావు తెలిపారు. ట్రాక్టర్ డ్రైవర్ వీరేంద్రపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై చెప్పారు. ఎవరైనా చట్టానికి వ్యతిరేకంగా ఇసుకను అక్రమంగా తరలిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

## హామీల అమల్లో కాంగ్రెస్ విఫలం

- బిజెపి రాష్ట్రంలో పది నుంచి 12 స్థానాల్లో గెలవబోతోంది
- బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు, ఎంపి అభ్యర్థి డికె అరుణ

**మహబూబ్‌నగర్ బ్యూరో, మే 18 ప్రభాతవార్త:** మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం మినహాయిస్తే కాంగ్రెస్ ఆరు గ్యారంటీలో ఒక్క పథకం కూడా అమలు కాలేదని బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు మహబూబ్‌నగర్ ఎంపి అభ్యర్థి డికె అరుణ అన్నారు. హైదరాబాద్‌లోని ఆమె నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. బిజెపి రాష్ట్రంలో 10 నుండి 12 ఎంపి స్థానాలను కైవసం చేసుకోబోతోందని అందుకే సీఎం రేవంత్‌రెడ్డికి కొంత టెన్షన్ మొదలైందని ఆమె పేర్కొన్నారు. రాష్ట్రంలో రైతులు ఇబ్బందులు పడుతున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. కనీసం ధాన్యాన్ని కొనుగోలు చేసే పరిస్థితి లేక తెలంగాణ రైతులు కర్ణాటకలో అమ్ముకుంటున్నారని పేర్కొన్నారు. బిజెపికి గ్రామీణ స్థాయిలో మోడీ మేనియా కొనసాగిందని, తాను ప్రచారంలో గ్రామాలకు వెళ్ళినప్పుడు వృద్ధులు సైతం మోడీ పేరు చెప్పారని గుర్తు చేశారు. కర్ణాటక నుంచి కృష్ణా జలాలు విడుదల చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని డికె అరుణ ఆరోపించారు.

## భక్తి శ్రద్ధలతో కన్యకా పరమేశ్వరి జయంతి వేడుకలు



కన్యకా పరమేశ్వరి జయంతి వేడుకలు నిర్వహిస్తున్న మహిళలు

**బిజినపల్లి,మే 18 ప్రభాతవార్త:** కన్యకా పరమేశ్వరి దేవి అమ్మవారి జయంత్యుత్సవాలు పాలెం వెంకటేశ్వరస్వామి కళ్యాణ మండపంలో వైభవంగా నిర్వహించారు. శనివారం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అమ్మవారిని ప్రత్యేకంగా అభిషేకాలు, అర్చనలతో విశేష పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం మహా మంగళ హారతి ఇచ్చారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. సాయంత్రం ఆలయంలో అమ్మవారి సహస్రనామ పారాయణం చేశారు. గణపతిహోమం, వాసవి మాత మూలమంత్ర హోమం, పూర్ణాహుతి, మహా మంగళహారతి తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కొత్త బాలరాజు, సలహా సభ్యులు సుబ్రమణ్యం, రామకృష్ణ, చంద్రశేఖర్, నామ మురళీ, సంతోష్, శ్రీనివాస్, శివకుమార్, పాలెం ఆర్యవైశ్య సంఘం మహిళలు తదితరులు పాల్గొన్నారు.

**మక్తల్,మే 18 ప్రభాతవార్త:** మక్తల్ పట్టణంలో వెలసిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయ ప్రాంగణం మొత్తం సర్వాంగ సుందరంగా అలంకరించారు. ఉదయము అమ్మవారికి అభిషేకము, అనంతరం ఆలయ పూజారి గురాచారి అమ్మవారిని అద్భుతంగా అలంకరించారు. ఆ తర్వాత లలిత సహస్ర నామావళి, విష్ణ సహస్ర నామావళి, సామూహిక కుంకుమార్చన, లక్ష పుష్పార్చన అనంతరం అమ్మవారి పల్లకిసేవ, రథోత్సవము, ఒడిబియ్యము, డోలారోహణము, అన్నప్రసాద వితరణ చేశారు. ఆలయ కమిటి ఛైర్మన్ కొత్త శ్రీనివాస్‌గుప్త మాట్లాడుతూ అందరి సహాయ, సహకారాలతో ప్రతి సంవత్సరం అమ్మవారి జయంతిని అద్భుతంగా జరుపుకుంటామని, ఈ జయంతి సందర్భంగా పట్టణ, చుట్టు పక్కల గ్రామాల ప్రజలు కూడా అమ్మవారిని దర్శించుకుని, తమ మొక్కు లు తీర్చుకుంటారని తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటి ఛైర్మన్ కొత్త శ్రీనివాస్ గుప్తా, మనసాని వెంకటేష్, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు బోరిశెట్టిభాస్కర్, కల్వ శ్రీనివాస్, అనుగొండ శ్రీనివాస్, సత్య నారాయణ, ఆళ్లగడ్డ శ్రీనివాస్, వట్టం రతన్, వాసవి రాము, కిరణ్, సుజిత్, విజయ్ నారాయణపేట జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు కొత్త మీరాబాయి, మహిళా సంఘం అధ్యక్షురాలు మనసానిసరళ, పద్మ, కొత్త విజయ లక్ష్మి, సుధ, శారద, ప్రసన్న, త్రివేణి, సృజన, సుష్మిత, నిరోషా పాల్గొన్నారు.



## నెంబరు ప్లేట్లు లేని వాహనాలపై పోలీసుల ప్రత్యేక నిఘా

### -30 కేసులు నమోదు చేసిన పోలీసులు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మే 18 ప్రభాతవార్త:** వాహనాల నెంబరు ప్లేట్లు సరిగ్గా లేని, వాహనాలకు నెంబర్లు ప్లేట్లు లేని వాహనదారులపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని నాగర్‌కర్నూల్ ఎస్‌ఐ-2 రామేశ్వర్‌రెడ్డి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఎదురుగా టూ వీల్లర్ నెంబరు ప్లేట్లు లేని వాహనాల తనిఖీ నిర్వహించి కేసులు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ రామేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ కొందరు వాహనదారులు వాహనాల నెంబర్లు ట్యాంపరింగ్ చేస్తున్నారని, అటు వంటి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్నారు. నెంబరు ప్లేట్లు ట్రాఫిక్ నిబంధనల ప్రకారం ఉండే విధంగా చూసుకోవాల్సిన బాధ్యత వాహనదారులపై ఉందన్నారు. మొత్తం 120 వాహనాలను తనిఖీ చేసి నెంబర్లు ప్లేట్లు లేకుండా ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంగించిన



వాహనాలను తనిఖీ చేస్తున్న ఎస్‌ఐ-2 రామేశ్వర్‌రెడ్డి, పోలీస్ సిబ్బంది

30 మంది వాహనదారులపై కేసునమోదు చేసినట్లు ఎస్‌ఐ పేర్కొన్నారు. కార్యక్ర మంలో ఎఎస్‌ఐలు మొయినుద్దిన్, చంద్రయ్య, నిరంజన్‌రెడ్డి, హెడ్ కానిస్టే బుల్ సుధాకర్‌రెడ్డి, రమామని, తఖీకాన్ తదితరులు ఉన్నారు.

## నాణ్యమైన విత్తనాలనే విక్రయించాలి

- సహాయ వ్యవసాయ సంచాలకులు యశ్వంత్‌రావు

**చిన్నచింతకుంట,మే 18 ప్రభాతవార్త:** రైతులకు నాణ్యమైన విత్తనాలను ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలని సహాయ వ్యవసాయ సంచాలకులు యశ్వంతరావు తెలిపారు. శనివారం మండలవ్యవసాయ అధికారి రాజేష కన్నాతో కలిసి మండలంలోని విత్తన దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. దుకాణాల్లోని స్టాక్‌రిజిస్టర్, బిల్ బుక్‌లను ఆయన పరిశీలించారు. విత్తన దుకాణదారులు నకిలీ విత్తనాలను విక్రయిస్తే చట్టపరమైన చర్యలుతప్పవని ఆయన హెచ్చరించారు. రైతులు విత్తనాలను కొనుగోలు చేసేటప్పుడు రసీదు తప్పనిసరిగా తీసుకోవాలని ఆయన సూచించారు.

**అవగాహనతోనే విత్తనాలు కొనుగోలు చేయాలి:** అవగాహనతోనే నాణ్యమైన విత్తనాలను కొనుగోలు చేయాలని తద్వారా భవిష్యత్తులో జరిగే పంట నష్టాలకు తగిన పరిహారాన్ని పొందవచ్చునని రైతులకు సూచించారు. ప్రస్తుతం వానాకాలం పంటల సాగుకు అవసరమైన విత్తనాల కొనుగోలు విషయంలో రైతు సోదరులు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నిరు. వ్యవసాయ శాఖ ద్వారా గుర్తింపు పొందిన అధీకృత డీలర్ల దగ్గర మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలన్నారు. గ్రామాలలో రాత్రికి రాత్రి వచ్చి విక్రయించే నకిలీ విక్రయదారుల నుండి విత్తనాలు కొనుగోలు చేయరాదన్నారు. బిజి 3 పేరుతో చలామణి అవుతున్న హెచ్‌టి పత్తి విత్తనాలకు జిఈఏసి (జిఇఏసి) అనుమతి లేనందున ఈ రకం విత్తనాలను కొనడం, అమ్మడం నేరమన్నారు. లూజుగా ఉన్న సంచులు, పగిలిన పాకెట్లు డబ్బాల్లో ఉన్న విత్తనాలను గడువు దాటిన విత్తనాలను ఎట్టి పరిస్థితుల్లో కొనరాదన్నారు. బిటి కాటన్ విత్తన ప్యాకెట్లపై జిఈ, ఏసి అప్రూవల్ నంబర్ తేదీ, సదరన్ జోన్ తెలంగాణ రాష్ట్రంలో సాగు చేసేందుకు అనువైనదో కాదో విత్తన ప్యాకెట్‌పై ఉన్న సమాచారాన్ని రైతులు సరిచూసుకోవాలన్నారు. విత్తన ప్యాకెట్‌ను బిల్లును పంటకాలం పూర్తయ్యే వరకు భద్రంగా దాచుకోవడం తద్వారా జన్యు స్వచ్ఛత లోపాల వల్ల లేదా మొలక శాతం తక్కువైనప్పుడు తగిన పరిహారం కోరే హక్కు రైతు సోదరులకు ఉంటుందన్నారు.



విత్తన దుకాణాలను తనిఖీ చేస్తున్న అధికారులు

## గ్రూప్-1 ప్రిలిమ్స్‌కు పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలి

- పరీక్ష కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించాలి
- వీసిలో టిఎస్‌పిఎస్‌సి ఛైర్మన్ మహేందర్‌రెడ్డి




వీసీలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

**వనపర్తి ప్రతినిధి మే 18 ప్రభాతవార్త:** జూన్ 9న జరగబోయే గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్షలను వనపర్తి జిల్లాలో పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. శనివారం ఉదయం తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ మహేందర్ రెడ్డి జిల్లా కలెక్టర్లు, జిల్లా ఎస్పీ, అదనపు కలెక్టర్లు , నోడల్ అధికారులు, ప్రాంతీయ సమన్వయ కర్తలతో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించి గ్రూప్ 1 పరీక్షల నిర్వహణపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వనపర్తి జిల్లా గ్రూప్ 1 పరీక్షలను ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు పకడ్బందీగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జూన్ 9న ఉదయం 10.30 గంటల నుండి ప్రారంభమయ్యే పరీక్షలకు అభ్యర్థులు 10 గంటల లోపు పరీక్ష కేంద్రాన్ని చేరుకోవాలని సూచించారు. ఉదయం 9 నుండి 10 గంటల వరకు మాత్రమే అభ్యర్థులను పరీక్షా కేంద్రంలో అనుమతిస్తారని, 10 గంటలకు గేట్లు మూసివేయడం జరుగుతుందన్నారు. ఒక్క నిమిషం ఆలస్యమైనా అనుమతించరని తెలిపారు. అభ్యర్థులు పెన్ను, హాల్‌టికెట్ తప్పు, ఎలాంటి ఇతరవస్తువులు, ఎలక్ట్రానిక్ వస్తువులు, వెంట తీసుకురావద్దని సూచించారు. అభ్యర్థులకు బయోమెట్రిక్ హాజరు తీసుకోవడం జరుగు తుందని, రెండు అంచల్లో తనిఖీలు, గేటు వద్ద, లోపల సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. పరీక్షలు పకడ్బందీగా నిర్వహిం చేందుకు జిల్లాఎస్పీ, జిల్లా అధికారులతో సమన్వయ సమావేశంఏర్పాటు చేసి ప్రణాళికలు సిద్ధం చేసుకోనున్నట్లు తెలిపారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ ఇతర అధికారులు వనపర్తి జిల్లా నుండి పాల్గొన్నారు.

## అకాల వర్షాలతో జరభద్రం

### -ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : భూత్పూర్ మున్సిపల్ కమిషనర్



**భూత్పూర్,మే 18,ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఇటీవల కురుస్తున్న అకాల వర్షాలు భారీ నష్టం కలుగజేసే అవకాశాలు న్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని భూత్పూర్ మున్సి పల్ కమిషనర్ సురేందర్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అకాల వర్షాలతో ప్రజలు, ముఖ్యంగా రైతులు చాలా అప్రమత్తంగా ఉండాలని, పండించిన ధాన్యం తడిసిపోకుండా జాగ్రత పడాలని, పేదలు పూరిగుడిసెలు, పెంకుటిల్లు, పాతగోడలు, మట్టి గోడలతో నిర్మించిన ఇళ్లలో గాలివానలు, ఊదురుగాలులు, వడగళ్ల వాన కురుస్తున్న వేళ కూలిపోయి ప్రాణనష్టంతో పాటు ఆస్తినష్టం కలుగజేసే ఆస్కా రమున్నందున ప్రజలు, రైతులు జాగ్రత వహించాలని కమిషనర్ సురేందర్‌రెడ్డి తెలిపారు.

## ట్రాక్టర్‌ను ఢీకొట్టి వ్యక్తి మృతి

**మహబూబ్‌నగర్ బ్యూరో,మే 18 ప్రభాతవార్త:** ట్రాక్టర్ ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన నవాబ్‌పేట మండలంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే నవాబ్‌పేట మండల కేంద్రం నుంచి మోటార్ సైకిల్‌పై గుర్తు తెలియని వ్యక్తి గురుకుంట గ్రామానికి వెళ్తున్న క్రమంలో అతి వేగంగా వెళుతూ కారును ఓవర్ టేక్ చేయబోయి ఎదురుగా వస్తున్న ట్రాక్టర్‌ను ఢీ కొట్టాడు. ఈ ఘటనలో బైక్‌పై ఉన్న వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు రాజాపూర్ మండలానికి చెంది వ్యక్తిగా స్థానికులు భావిస్తున్నారు. ఘటన జరిగిన స్థలానికి హుటాహుటిన పోలీసులు చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మహబూబ్‌నగర్ ఆసుపత్రికి తరలించారు.







## కుండపోత

- ఉమ్మడి జిల్లాలో పటుచోట్ల భారీ వర్షం
- తడిసిన ధాన్యం
- జడ్చర్లలో పలుకాలనీలు జలమయం

**మహబూబ్‌నగర్ బ్యూరో, మే 18, ప్రభాతవార్త:** ఉమ్మడి పాలమూరు జిల్లాలో శనివారం సాయంత్రం 4గంటల తర్వాత భారీ వర్షం కురిసింది. సుమారు గంట పాటు వర్షం కురియడంతో ఒక్కసారిగా వాతావరణం చల్లబడింది. భారీ వర్షానికి విద్యుత్ అంతరాయం ఏర్పడింది. రోడ్లపై నీరు భారీగా చేరడంతో వాహనదారులు కొంత ఇబ్బంది పడ్డారు. ఇదిలా ఉండగా కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండలం వాసుదేవపూర్ గ్రామంలో గురువారం సాయంత్రం ఈదురు గాలులకు పిడుగుపడి ఇద్దరు మృతిచెందారు. భారీ వర్షానికి మార్కెట్లలోని, కల్లాల వద్ద, రోడ్లపై పోసుకున్న ధాన్యం నేలపాలైంది. దీంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని తమను ఆదుకోవాలని వేడుకుంటున్నారు. భారీ వర్షానికి అధికారులు అప్రమత్తం చేశారు.

**జడ్చర్ల జలమయం:** జడ్చర్లలో శనివారం సాయంత్రం కురిసిన వర్షానికి పలు కాలనీలు జలమయం అయ్యాయి. డ్రైనేజీలు నిండి వర్షపు నీరు రోడ్లపైకి రావడంతో వాహనదారులు, కాలనీవాసులు ఇబ్బందులు పడ్డారు. జడ్చర్లలోని ప్రధాన రహదారిపైకి భారీగా వర్షపు నీరు చేరడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడ్డాయి. పద్మావతీ కాలనీ అంతా బురదమయం అయ్యింది. రోడ్ నెంబర్ 1నుంచి 6వరకు డ్రైనేజీలు నిండి మురుగు వర్షపు నీరు బయటకుపారడంతో బురదమయం అయ్యింది. దీంతోపాటు కల్వకుర్తి ప్రధాన రహదారి స్తంభించింది. మూడు అడుగులు మేర నీరు రోడ్లపై చేరడంతో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. ఆర్ అండ్ బీ అధికారులు, కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగానే సామాన్యులకు ఇబ్బందులు తప్పడం లేదు. నాలుగో వార్డు ,వేంకటేశ్వర కాలనీ, మాధవరావు కాంపొండ్, సాయినగర్ కాలనీ జలమయమయ్యాయి. ప్రహరీ కూడా కూలింది. సమయంలో ఎవరు అక్కడ లేకపోవడంతో ప్రమాదం తప్పింది.







## పెద్దమ్మతల్లిని దర్శించుకున్న ఎమ్మెల్సీ యాదవరెడ్డి



పెద్దమ్మతల్లి ఆలయంలో ఎమ్మెల్సీ యాదవరెడ్డి తదితరులు

**గజ్వేల్, మే 18 (ప్రభాతవార్త):**
గజ్వేల్ మండలం అహ్మదీపూర్ గ్రామంలో జరుగుతున్న శ్రీ పెద్దమ్మతల్లి ఆలయ వార్షికోత్సవ వేడుకల్లో ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, మాజీ ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డిలు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు ఎమ్మెల్సీ యాదవరెడ్డి, మాజీ ఎఫ్‌డిసి చైర్మన్ ప్రతాప్‌రెడ్డితో పాటు పలువురిని శాలువాలతో సన్మానించారు. వార్షికోత్సవ వేడుకలకు హాజరయ్యే భక్తులకు గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం యాదవరెడ్డి, ప్రతాప్‌రెడ్డిలు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ పాలనలో వ్యవసాయ రంగంలో గణనీయంగా మార్పులు వచ్చాయని అన్నారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం చేయడానికి గత ప్రభుత్వం తీసుకున్న చర్యలను గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో నాచారం ఆలయ మాజీ చైర్మన్ యాదగిరి, పిఎసిఎస్ డైరెక్టర్ చాడ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిటిసి ఆనందం, బిఆర్ఎస్ నాయకులు రమేష్‌గౌడ్, అహ్మద్, ఆగయ్య, ముత్యంగౌడ్, సత్యగౌడ్, బుచ్చిరెడ్డి, కొండల్‌రెడ్డి, రామగౌడ్, ముదిరాజ్ సంఘం నాయకులు కె.ఎల్లయ్య, రాజు, రమేష్, నరేష్, కనకయ్య, సింహం, రాంచంద్రం, సత్యం, నర్సింలు, బాలయ్య, పోచయ్య, బిక్షపతి, శేఖర్, వెంకట్, చంద్రం తదితరులు పాల్గొన్నారు.

### సబ్సిడీ జీలుగ విత్తనాలు రైతులు సద్వినియోగం చేసుకోవాలి



జీలుగ విత్తనాలు అందజేస్తున్న దృశ్యం

**కొమురవెల్లి, మే 18, ప్రభాతవార్త :**
కొమురవెల్లి ఆగ్రోస్ రైతు సేవా కేంద్రంలో పచ్చిరొట్టె ఎరువు విత్తనాలు(జీలుగా) 60 శాతం సబ్సీడిపై అందజేయడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి నరేష్ తెలిపారు. విత్తనాలు అవసరం ఉన్న రైతులు తమ పట్టాదార్ పాసుబుక్, అధార్ కార్డు జిరాక్స్‌తో సంబంధిత వ్యవసాయవిస్తరణ అధికారిని సంప్రదించాలన్నారు. జీలుగా విత్తనాలను పొలంలో చల్లుకొని 45 రోజుల తర్వాత సగం పూత దశలో పొలంలో కలియదున్నాలన్నారు. దీంతో భూమిలో ఉన్న చౌడు గుణం తగ్గడంతో పాటు సేంద్రీయ కర్బన శాతం పెరిగి భూమి సారం పెరుగుతుందన్నారు. ఒక ఎకరానికి 12 కిలోలు అవసం ఉంటాయన్నారు. సబ్సీడిపై 30 కిలలో బ్యాగ్ రూ.1116 అందజేయడం జరుగుతుందన్నారు.

### నిరుపేద కుటుంబానికి చెలిమి ఫౌండేషన్ చేయూత

**గజ్వేల్, మే 18 (ప్రభాతవార్త):** కుకునూర్‌పల్లి మండలం కోనాయిపల్లి గ్రామానికి చెందిన మిట్టపల్లి వెంకటేష్, లావణ్యలు గజ్వేల్‌లోని బిడి కాలనీలో నివాసం ఉంటూ వంట సామాగ్రి అమ్ముతూ జీవనం సాగిస్తుండగా ఆర్థిక ఇబ్బందులతో వెంకటేష్ ఇటీవల ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ విషయం తెలుసుకున్న చెలిమి ఫౌండేషన్ ప్రతినిధులు శనివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.3500 విలువైన నిత్యావసర సరుకులు, రూ.11,500 నగదును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న లావణ్యకు సనశ్రీ, సహస్ర, అరుణ్‌లు ముగ్గురు పిల్లలు ఉన్నారని, ఎవరైనా దాతలు ఉంటే వీరిని ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో చెలిమి ఫౌండేషన్ అధ్యక్షుడు గుర్రం తులసీదాస్, కోశాధికారి దొంతుల ఆనంద్, సభ్యులు గుంటుకు శ్రీనివాస్, పిట్ల ఆంజనేయులు, టెంట్ నర్సింలు, నాగపురి రమేష్, పెద్దూరి శ్రీనివాస్, యాట ఆంజనేయులు, ఇబ్రహీం, గంగిశెట్టి రమేష్, జాల మల్లేశం, జాలిగామ శ్రీధర్, గుర్రం శ్రీకాంత్‌చౌదరి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

### బోరంచ పోచమ్మను దర్శించుకున్న అధికారులు



బోరంచ నల్లపోమ్మను దర్శించుకుంటున్న అధికారులు

**మనూర్, మే 18, ప్రభాతవార్త:** మండలంలోని బోరంచ గ్రామంలో కొలువుండి భక్తులచే నిత్యపూజలందుకుంటున్న బోరంచ నల్ల పోచమ్మ ఆలయాన్ని శనివారం అటవీ శాఖ డిఎస్‌పి పందరినాథ్ రావు దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న పందరి నాథ్‌ను ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలుకగా ఆలయంలో అధికారి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. డిఎస్‌పికి ఆలయ అర్చకులు ఆశీర్వచనాలు చేసి తీర్థ ప్రసాదాలు అందించారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు సిద్ధుస్వామి, శ్రీకాంత్ స్వామ, నాగయ్యస్వామి, శ్రీకాంత్‌రెడ్డి, రమేష్‌రెడ్డి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

### రేపటి నుంచి ఎల్లమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవాలు

-అందంగా ముస్తాబైన ఆలయం

**చౌటకూరు, మే 18, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన చౌటకూరులో న్యాయం చెరువు సమీపంలో వెలిసిన ఎల్లమ్మ తల్లి ఆలయం ప్రథమ వార్షికోత్సవాన్ని ఈ నెల 20, 21వ తారీఖులలో ఘనంగా నిర్వహించేందుకు ఆలయ కమిటి బాధ్యులు తగు ఏర్పాట్లు పూర్తి చేశారు. రెండు రోజుల పాటు నిర్వహించే ఆలయ వార్షికోత్సవాలను నిర్వహించనున్నట్లు గౌడ సంఘం అధ్యక్షులు సుధాకర్‌గౌడ్ తెలిపారు. వార్షికోత్సవ ఉత్సవాలను తిలకించేందుకు గ్రామస్థులతో పాటు పరిసర గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకోనున్నారని, భక్తుల సౌకర్యార్థం అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు సుధాకర్‌గౌడ్ తెలిపారు.

### జోరుగా బెల్ట్ షాప్ దందా...ఊపందుకున్న అమ్మకాలు

-బాటిల్‌పై అధికంగా డబ్బులు వసూలు

**పుల్కల్, మే 18, ప్రభాతవార్త:** మండలంలో రోజు రోజుకు బెల్టు షాపులు పుట్టగొడుగుల్లా పుట్టుకువస్తున్నాయి. ఇష్టా రీతిగా మద్యం విక్రయాలు చేపడుతున్నా అధికారులు తమకేం పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు బలంగా వినవస్తున్నాయి. మండలంలోని ముద్దాని పుల్కల్ గుడ్ మార్నింగ్ తండాకు, పెద్దరెడ్డిపేట్, పోచారంతో పాటు తదితర గ్రామాల్లో బెల్ట్ షాపులు కొనసాగుతున్నా బాధిత అధికారులు పట్టించుకోకపోవడం పట్ల ప్రజలు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. చట్టానికి వ్యతిరేకంగా బెల్ట్ షాపులు కొనసాగుతున్నా ఎక్సైజ్ అధికారుల చేతులు తడవడంతోనే అటువైపు చూడలేకపోతున్నారన్న ఆరోపణలు వనవస్తున్నాయి. బెల్ట్ షాపుల నిర్వాహకులు ఒక్క మద్యం సీసాపై 30 రూపాయలు అధికంగా వసూలు చేస్తున్నారని తెలుస్తోంది. ప్రభుత్వం అనుమతి పొందిన మద్యం దుకాణాల నుంచి అక్రమంగా బెల్టు షాపులో మద్యం నిల్వ ఉంచి అమ్మకాలు చేస్తూ ప్రజల అవసరాన్ని ఆసరాగా చేసుకుని రెండు చేతులా దండుకుంటున్నారు.

# ఘనంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి ఉత్సవాలు



కొమురవెల్లిలో అమ్మవారికి కుంకుమ పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

**సిద్దిపేట రూరల్, మే 18, ప్రభాతవార్త:**
సిద్దిపేట జిల్లా కేంద్రంలో శనివారం వైశ్యభవన్ కమిటీ, వాసవీ, వనిత క్లబ్‌ల, అర్య వైశ్య మహాసభ మహిళా విభాగం అధ్వర్యంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. వైశ్యభవన్‌లో శ్రీ మేరు చక్ర వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయంలో అమ్మవారి పతాకావిష్కరణ చేశారు. కన్యకా పరమేశ్వరి అమ్మవారికి పంచామృత అభిషేకం, కుంకుపూజాలు ఘనంగా నిర్వహించారు. పుల్లూరి శోభారాణి శ్రీనివాస్ దంపతుల అర్థిక సహాయంతో అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వాసవీ, వనితక్లబ్, అర్యవైశ్య మహాసభ మహిళా విభాగం ప్రతినిధులు సుష్మ, గట్టు రవి, పుల్లూరి శివకుమార్, కొమురవెల్లి బుచ్చయ్య, కూర శ్రీనివాస్, గంప కృష్ణమూర్తి, రత్నాకర్,మర్యాల వీరేశం,శ్రీనివాస్, మర్యాల వాణి, పుల్లూరి సుష్మ, హర్షిత తదితరులు పాల్గొన్నారు.

**కొమురవెల్లిలో..**
కొమురవెల్లి మండల కేంద్రంలోని శ్రీ కన్యకా పరమేశ్వరి అర్యవైశ్య సత్రంలో కొమురవెల్లి అర్యవైశ్య సంఘం ప్రతినిధులు, మండల సభ్యులు వాసవీ మాత జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. అర్యవైశ్య మహిళా ప్రతినిధులు అమ్మవారికి కుంకుమ పూజలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు అందించారు. కార్యక్రమంలో కొమురవెల్లి అర్యవైశ్య మహిళా సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# నర్సాపూర్‌లో ఘనంగా శ్రీవీరబ్రహేంద్రస్వామి ఆరాధన మహోత్సవాలు

**నర్సాపూర్ మే, 18. ప్రభాతవార్త :**
నర్సాపూర్ మెదక్ ప్రధాన రహదారిలోని చిన్నచింతకుంట బస్ స్టేజీవద్ద పెద్దచింత కుంట గ్రామశివారులో వెలిసిన శ్రీ వీరబ్రహేంద్రస్వామి ఆలయంలో శనివారం నర్సాపూర్ విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ సంఘం అధ్వర్యంలో శ్రీపోతులూరి వీరబ్రహేంద్రస్వామి 331 వ ఆరాధన మహోత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ ఆరాధన మహోత్సవంలో బాగంగా విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కమ్మరి కృపాచారి, నర్సాపూర్ పట్టణ అధ్యక్షులు నరేవందర్‌చారిల అధ్వర్యంలో ఆలయ పూజారి వద్ల రాంచంద్రాచారి వేద మంత్రోచ్చరణల మధ్యన శ్రీవీరబ్రహేంద్రస్వామికి అబిషేకం, ప్రత్యేక పూజలు చేయడం జరిగింది. ఈ మేరకు నర్సాపూర్ లోశ్రీపోతులూరి వీరబ్రహేంద్రస్వామి 331 వ ఆరాధన మహోత్సవాలు భక్తి శ్రద్దలతో, నియమ నిష్టలతో ఘనంగా జరిగాయి. ఈ ఆరాధన కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మసంఘం జిల్లా ప్రదాన కార్యదర్శి కమ్మరి కృపాచారి, నర్సాపూర్ పట్టణ అధ్యక్షులు నరేవందర్‌చారిల తో పాటు పట్టణ ప్రదాన కారనదర్శి థశరథంచారి, మాజీ అధ్యక్షులు లింగంచారి. అంజయ్యచారి,సభ్యులు వడ్ల ప్రవీణ్‌చారి కమ్మరి సతీష్‌చారి, అనిల్‌చారి, శివచారి, శ్రీనివాస్‌చారి, బ్రహ్మంచారి, కమ్మరి నాగరాజుచారి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మి వెంకటేశ్వర కళ్యాణ కార్యక్రమంలో పాల్గొన్న నగేష్‌శెట్కార్

**నారాయణఖేడ్, మే 18 ప్రభాతవార్త:**
నారాయణఖేడ్ మండల పరిధిలోని లింగాపూర్ గ్రామంలో శ్రీ లక్ష్మి వెంకటేశ్వర కళ్యాణ మహోత్సవం కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు నగేష్‌శెట్కార్ హాజరయ్యారు. శనివారం ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వాగతం పలికారు. అనంతరం నగేష్‌శెట్కార్ కాసులబాద సతీష్ పూలమాల శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాసులబాద రాధాకృష్ణ, సాంబయ్య గారి ప్రభాకర్, కాసులబాద లక్ష్మన్, నారా సంగప్ప, జ్నానేశ్వర్‌గౌడ్, సంతోష్ అన్నే, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## రామాయంపేటలో కూరగాయ వ్యాపారస్తుల ఆందోళన



వసతులు కల్పించాలని డిమాండ్ చేస్తూ ధర్నా చేస్తున్న కూరగాయల వ్యాపారస్తులు

**రామాయంపేట, మే 18, ప్రభాతవార్త :**
రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలో కూరగాయల వ్యాపారస్తులు శనివారం నాడు విక్రయాలు నిలిపివేసి ఆందోళన కార్యక్రమం చేపట్టారు. మున్సిపాలిటీ పరిధిలో సరైన మార్కెట్ సౌకర్యం లేక చర్చి స్థలంలో తాత్కాలికంగా కూరగాయల విక్రయాలు చేసుకుంటున్నామని, సరైన వసతులు కల్పించాలని డిమాండ్ చేస్తూ వారు కూరగాయల విక్రయాలు నిలిపివేసి ఆందోళన చేపట్టారు. గత నాలుగు సంవత్సరాలుగా సరైన వసతులు లేక కూరగాయలు విక్రయిస్తున్నామని, అయినప్పటికీ స్థలం యజమానులు తమను కాళీ చేయాలంటూ ఒత్తిడి తీసుకొస్తున్నారని ఆరోపించారు. కూరగాయలు విక్రయించుకునేందుకు సరైన స్థలం చూపించాలని వారు డిమాండ్ చేశారు.

## బిజెపి 10 యేండ్ల పాలనలో ఒరిగిందేమిలేదు : చంద్రశేఖర్

**సిద్దిపేట రూరల్, మే 18, ప్రభాతవార్త :**
దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుందని అ పార్టీ సీనియర్ నాయకులు సొప్పదండి చంద్రశేఖర్ అన్నారు. శనివారం అయన సిద్దిపేట జిల్లా కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. ఈ సారి దేశ ప్రజలు కాంగ్రెస్ పాలన కోరుకుంటున్నారని తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ 13 స్థానాల్లో విజయకేతనం ఎగరవేస్తుందన్నారు. బిజెపి 10 యేండ్ల పాలనలో పేదలకు ఒరిగిందేమిలేదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే అన్ని వర్గాలకు సమాన న్యాయం జరుగుతుందన్నారు. కుల, మతాలను విభజించి పాలిస్తున్న బిజెపి గుణ పాఠం తప్పదన్నారు.

## భూముల విలువ పెంపు నిర్ణయం ఉపసంహరించుకోవాలి

-రియల్ ఎస్టేట్ వ్యాపార సంఘం జిల్లా అధ్యక్షుడు రాజలింగం


**సిద్దిపేట రూరల్, మే 18, ప్రభాతవార్త :**
భూముల విలువను పెంచాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని సిద్దిపేట జిల్లా రియల్ వ్యాపార సంఘం అధ్యక్షులు రాజలింగం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిద్దిపేట ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన రియల్ వ్యాపారులతో కలిసి మాట్లాడారు. ఇప్పటికే నత్తనడకలా సాగుతున్న రియల్ వ్యాపారం భూముల విలువ పెంచడంతో పూర్తిగా డీలా అవుతుందన్నారు. భూమి విలువలో 7.5 శాతం రిజిస్ట్రేషన్ వేల్యూ ఉంటుందని భూమి విలువ పెరగడం ద్వారా రిజిస్ట్రేషన్ వేల్యూ పెరుగుతుందన్నారు. దీంతో భూముల అమ్మకాలు కొనుగోలు పూర్తిగా నిలిచిపోతయన్నారు. ప్రభుత్వం పునరాలోచన చేసి 7.5 శాతం ఉన్న రిజిస్ట్రేషన్ చార్జీలను మూడు శాతానికి తగ్గించి భూముల విలువలను అలాగే కొనసాగించాలన్నారు. ఏమాత్రం నిర్లక్ష్యం చేసిన అందోళనలు చేస్తామన్నారు. సమావేశంలో రియల్ వ్యాపారుల సంఘం ప్రతినిధులు మల్లారెడ్డి, రంగయ్య,దరిపల్లి శ్రీనివాస్, చిన్నా, నర్సింలు, బాలయ్య, ముగిలి శ్రీనివాస్, చింతల యాదగిరి, అడప శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయండి : కోమటిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి

**హుస్నాబాద్,మే18,ప్రభాతవార్త :** తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి డిమాండ్ చేశారు.శనివారం భారతీయ జనతాపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్‌కుమార్ ఆదేశాల మేరకు ఆ పార్టీ పట్టణ అధ్యక్షులు దొడ్డి శ్రీనివాస్ ఆధ్వర్యంలో హుస్నాబాద్ మార్కెట్ యార్డులో తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా రాంగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ ఇటీవల కురిసిన అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చి విస్మరించారని మండిపడ్డారు.ప్రభుత్వం వెంటనే తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయడంతో పాటు ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీ మేరకు ధాన్యం క్వింటాలుకు 500ల బోనస్ చెల్లించాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు వెల్దండి రాజేంద్రప్రసాద్,అసెంబ్లీ కోకన్వీనర్ వేణుగోపాల్‌రావు,బిజెవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి కర్ణకంటి నరేష్,నాయకులు రాయికుంట చందు, సంపత్‌నాయక్,విద్యాసాగర్‌రెడ్డి,చిట్టిగోపాల్‌రెడ్డి,సంతోష్,వరియోగుల అనంతస్వామి తదితరులు పాల్గొన్నారు.

## చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

-జూనియర్ సివిల్ జడ్జ్ శివరంజిని



మాట్లాడుతున్న జూనియర్ సివిల్ జడ్జ్ శివరంజిని

**అక్కన్నపేట,మే18,ప్రభాతవార్త :** చట్టాలపై ప్రతీ ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని హుస్నాబాద్ కోర్టు జూనియర్ సివిల్ జడ్జి శివరంజిని అన్నారు.శనివారం మండలంలోని మోత్కులపల్లి గ్రామంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జడ్జి మాట్లాడుతూ గ్రామాలలో ఎక్కువగా భూముల కొట్లాటలు,మద్యం సేవించి వాహణాలు నడిపి కేసుల పాలై ఆర్థికంగా నష్టపోవడంతో పాటు జైలు పాలవుతున్నారని గుర్తు చేశారు.ఇలాంటి కార్యక్రమాలకు దూరంగా ఉండాలని తాగే ముందు వారి కుటుంబ పరిస్థితులు ఆలోచించాలన్నారు.భూముల కొట్లాటలో ఒకరిపై ఒకరు దాడులు చేసుకోవడం లాంటివి చేసుకుని పోలీస్ స్టేషన్లు,కోర్టుల చుట్టూ తిరిగే బదులు పెద్ద మనుషుల సమక్షంలో పరిష్కరించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు మురళీమోహన్,స్పెషల్ ఆఫీసర్ కవికుమార్,అక్కన్నపేట ఎస్ఐ తాండ్ర వివేక్‌తో పాటు న్యాయవాదులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ తల్లి జాతర ఆహ్వాన పత్రికల ఆవిష్కరణ

**హుస్నాబాద్‌టౌన్,మే18,ప్రభాతవార్త**
హుస్నాబాద్‌లోని శ్రీ రేణుక ఎల్లమ్మతల్లి జాతర ఆహ్వాన పత్రికతో పాటు గోడ పత్రికలను ఆ దేవాలయ చైర్మెన్ పూదరి లక్ష్మీనారాయణగౌడ్,ఆలయ కార్యనిర్వాహకులు కిషన్‌రావు, ధర్మకర్తలతో కలసి శనివారం రోజున ఆలయం ప్రాంగణంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిర్వహించబోయే జాతర ఈనెల 23 నుండి వచ్చేనెల 22 వరకు కొనసాగుతుందన్నారు.భక్తులు పెద్ద ఎత్తున హాజరై జాతరను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు పున్న సమ్మయ్య, పచ్చిమట్ల స్వప్నజగదీశ్వర్,బత్తిని లక్ష్మయ్యగౌడ్,వీరయ్య, పరమేశ్వర్, లక్ష్మయ్య,రాజయ్య,చంద్రమౌళి అర్చక, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సామూహిక కుంకుమార్చనలు

**పెద్దశంకరంపేట, మే18 ప్రభాతవార్త:** వాసవి కన్యకా పరమేశ్వరీ జయంతి సందర్భంగా శనివారం స్థానిక ఆర్య వైశ్య సంఘం భవనంలో ఆర్య వైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో మహిళలు సామూహిక కుంకుమార్చనలు నిర్వహించారు. బ్రాహ్మణులచే అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి పీఠం ఎదుట కుంకుమార్చనలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ఆర్య వైశ్య సంఘం అధ్యక్షురాలు రాగం అర్చన మాట్లాడుతూ అహింసా మార్గమే మానవాళికి శ్రేయస్కరమన్నారు. ఆర్య వైశ్యులు శ్రీ వాసవి మాత జన్మ స్థలమైన పెనుగొండ వాసవి మాతను పవిత్రంగా భావిస్తూ దర్శించుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్య వైశ్య సంఘం మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### ఘనంగా రంగనాయక స్వామి జాతర ఉత్సవాలు ప్రారంభం



బండ్ల ఊరేగింపు నిర్వహిస్తున్న దృశ్యం

**కొల్చారం, మే18 ప్రభాతవార్త:**
కొల్చారం మండల పరిధిలోని రంగంపేటలో శనివారం రంగనాయక స్వామి జాతర ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. వైశాఖ దశమి నుండి పౌర్ణమి వరు ఈ ఉత్సవాలను ప్రతి సంవత్సరం రంగనాయక స్వామి ఆలయ కమిటీ, భక్త బృందం, గ్రామ ప్రజల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా రంగనాయక స్వామికి రంగురంగుల పచ్చని తోరణాలతో అలంకరించిన బండ్లను శివసత్తుల నృత్యాలు, డప్పుచప్పుళ్ల మధ్య ఊరేగించారు. ఉదయం స్వామి వారికి అభిషేకం, ప్రత్యేక పూజా కార్యక్రమాలు వేదమంత్రోచ్ఛరణల మధ్య జరిపారు. భక్తులు ఉదయం నుండి స్వామి వారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించి మొక్కులు చెల్లించుకున్నారు.

### అమ్మ ఆదర్శ పాఠశాల పనులు పూర్తి చేయాలి : డిఈవో రాధాకిషన్



నర్సాపూర్‌లో అమ్మ ఆదర్శ పాఠశాలల పనులపై జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న డిఈవో రాదాకిషన్ తదితరులు

**నర్సాపర్ మే, 18. ప్రభాతవార్త :**
అమ్మ ఆదర్శ పాఠశాలకు సంబందించిన పనులన్ని ఈ నెలాఖరు వరకు పూర్తి చేయాలని డిఈవో రాధాకిషన్ అన్నారు.శనివారం నర్సాపూర్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాలలకు సంబందించిన సమావేశాన్ని నిర్వహించారు. ఈసమావేశానికి ముఖ్య అతిథిగా డిఈవో రాధాకిషన్ హాజరయ్యారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల ఆఖరు వరకు అమ్మఆదర్శ పాఠశాలలకు సంబందించిన పనులన్ని వెంటనే పూర్తి చేయాలని అన్నారు. ఇందకు సంబందించిన సహాయ సహకారాలు అంజేస్తామన్నారు.ఈ మేరకు అమ్మ ఆదర్శ పాఠశాలలకు సంబందించిన విషయాలను ఆయన క్లుప్తంగా వివరించారు. అనంతరం ఎంఈవో బుచ్యానాయక్ మాట్లాడుతూప్రధానోపాధ్యాయులు ప్రత్యేక చొరవ తీసుకొని అమ్మఆదర్శ పాఠశాలల పనులన్ని త్వరగా పూర్తి చేయాలన్నారు.ఈ మేరకు ఈ పాఠశాలలో ఎలక్ట్రీషియన్,సివిల్ వర్క్స్ వాటర్ సంప్‌తదితర మైనర్ రిపేర్ పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో డిఈవో రాధాకిషన్, ఎంఈవో బుచ్యానాయక్, లతో పాటు ఏఎంఓ సుదర్శన్ మూర్తి,ఏఎస్‌వో నవీన్,ఎంఎస్‌వో, కాంప్లెక్స్ హెచ్ ఎం లు,నర్సాపూర్ మండలంలోని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అహ్మద్‌నగర్‌లో అనుమానాస్పద స్థితిలో బాలిక మృతి

**నర్సాపూర్ మే, 18. ప్రభాతవార్త :**
అనుమానాస్పద స్థితిలో ఏడేళ్ళ బాలిక మృతి చెందిన సంఘటన నర్సాపూర్ మండల పరిధిలోని అమ్మద్‌నగర్ గ్రామంలో శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. ఈ సంఘటన వివరాలు గ్రామస్తుల కథనం ప్రకారం ఇలా వున్నాయి..అహ్మద్‌నగరన గ్రామానికి చెందిన నీరుడి మల్లేషం మంజుల దంపతులు వ్యయసాయం చేస్తు పొలం పనులు చేసుకుంటు జీవనం కొనసాగిస్తున్నారు. ఈదంపతులకు ఏడేళ్ళ బాలిక ఇందు(7) అనే కూతురు ఉందిని తెలిపారు.ప్రతి రోజు మాదిరిగానే శుక్రవారం ఈ దంపతులు ఇద్దరు పొలం పనులకువెళ్లడం జరిగిందని తెలిపారు.సాయంత్రం వారు ఇంటికి తిరిగి వచ్చె సరికి వాళ్ల కూతురు ఇందు ఇంట్లో అపస్మారక స్థితిలో పడిఉందని తెలిపారు. ఈ క్రమంలోచుట్టు పక్కల వారు వచ్చె చూసే వరకు చిన్నారి ఇందు అప్పటికే మృతిచెంది విగతజీవిగా పడి ఉందన్నారు.తన కూతురు ఇందు మృతి చెందిందన్న విషయం తెలియగానే ఆ తల్లిదండ్రులు భోరున విలపించారు.వారి దు:ఖాన్ని ఆపడం ఎవరి తరం కాలేదు. ఈ మేరకు పాము కాటుకు గురయ్యొ చిన్నారి ఇందు మృతి చెంది ఉంటుందని గ్రామస్తులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు

### పలుగుమీది నల్లపోచమ్మ దేవాలయంలో కొబ్బరికాయ,పులిహోర వేలం

**హత్నూర మే 18,ప్రభాతవార్త:**
హత్నూర మండలం శేర్ఖాన్‌పల్లి గ్రామం పరిధిలోని పలుగుమీది నల్లపోచమ్మ దేవాలయంలో శనివారం కొబ్బరి కాయలు, లడ్డు,పులిహోర వేలం పాట నిర్వహించినట్లు దేవాలయం ఇఓ శశిధర్ ఒక ప్రకటనలో తెలిపారు. కొబ్బరి కాయల వేలంను ప్రవీన్‌గౌడ్ 9లక్షల 25వేలకు,లడ్డుపులిహోర వేలంను సుంకరి సుధాకర్ 4లక్షల 15వేలకు వేలంలో పోందారని తెలిపారు. వేలంపాటలో, వేలందారులతో పాటు గ్రామస్థులు,అలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మండలానికి 180 క్వింటాళ్ల జనుము విత్తనాలు

-రేపటి నుంచి రైతులకు పంపిణి

**న్యాల్‌కల్, మే 18, ప్రభాతవార్త:** మండలానికి సరఫరా అయిన 180 క్వింటాళ్ల జనుము విత్తనాలు ఆయా గ్రామాల్లోని రైతులకు ఈ నెల 20వ తారీఖు నుంచి పంపిణికి సిద్దంగా ఉన్నాయని మండల వ్యవసాయ అధికారిణి లావణ్య తెలిపారు. క్వింటాళు జనుము ధర 9050 రూపాయలు కాగా ప్రభుత్వం 5430 రూపాయల సబ్సిడీని భరిస్తూ రైతులకు 3620 రూపాయలకు క్వింటాళు జనుము విత్తనాలు అందించనున్నామన్నారు. 40 కిలోల బస్తాకు 1448 రూపాయలు అందించి ఆధార్ కార్డు, పట్టాపాసుపుస్తకాలతో మండల కేంద్రమైన న్యాల్‌కల్‌లోని ఎరువుల విక్రయ కేంద్రానికి చేరుకుని జనుము విత్తనాలు అందుకోవాలని ఏఓ లావణ్య రైతులకు సూచించారు.

## కమ్యూనిటీ సెంటర్‌లో విద్యార్థులకు యోగాసనాలు

రామచంద్రాపురం, మే 18, ప్రభాతవార్త: చిన్నారుల, విద్యార్థుల ఆసక్తిని దృష్టిలో పెట్టుకుని కమ్యూనిటీ సెంటర్ ద్వార క్రీడలు,సాహిత్య, సాంస్కృతిక కార్యక్రమాలు, సమ్మర్ కోచింగ్ క్యాంప్‌లను నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా బిహెచ్ఈఎల్, రామచంద్రాపుం పరిధిలోని చిన్నారులు, విద్యార్థులు ఆయా రంగాల్లో శిక్షణ అందుకుంటున్నారు.శనివారం కమ్యూనిటీ సెంటర్‌లో సమ్మర్ కోచింగ్ క్యాంప్‌లో పాల్గొనే పిల్లలతో పాటు వి శ్రీనివాస్‌రావు,చంద్రశేఖర్, కమ్యూనిటీ సెంటర్ అధ్యక్షులు శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి మాయ బ్రహ్మ,జాయింట్ సెక్రటరీ, అధికారులు పాల్గొన్నారు.

### విద్యుత్ ఎస్ఈ కార్యాలయంలో ఉద్యోగులకు ఉచిత వైద్య శిబిరం

**సిద్దిపేట రూరల్, మే 18, ప్రభాతవార్త :**
ప్రజల నిత్య అసవరమైన విద్యుత్‌ను సరఫరా చేయడంలో నిత్యంపని ఒత్తిడిలో ఉండే విద్యుత్ ఉద్యోగుల కోసం హైదారాబాద్ యశోద హాస్పిటల్ అధ్వర్యంలో శనివారం జిల్లా కేంద్రంలోని ఎస్ఈ కార్యాలయంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించినట్లు విద్యుత్ ఎస్ఈ మోహన్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ ఉద్యోగులకు, సిబ్బందికి కార్డియాలజీ,అర్థోపెడిక్,పల్మోనోలజీ స్క్రీనింగ్‌తో పాటు బీపీ, షుగర్ పరీక్షలు, ఈసీజీ, టు డిఇగో, బోనే మినరల్ డెన్సిటి, పిఎఫ్‌డి టెస్టులు నిర్వహించినట్లు తెలిపారు. 200 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారని అయన వివరించారు. కార్యక్రమంలో డాక్టర్ సత్యసుధిష్, డాక్టర్ సోమేశ్ మంజునాథ్,డాక్టర్ అమర్, వినయ్‌కుమార్, డాక్టర్ ప్రశాంత్,డాక్టర్ రాధికలు పాల్గొని వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో డీఈలు మహేష్, శ్రీనాథ్, ఏడీఈలు గంగాధర్, సంతోష్, ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


## విద్యార్థుల జీవితంలో టెన్త్, ఇంటర్ చాలా కీలకం

-అల్ ఇండియా ఐడల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు యాఖినోద్దిన్

**సిద్దిపేట రూరల్, మే 18, ప్రభాతవార్త:** విద్యార్థుల జీవితంలో పదో తరగతి, ఇంటర్ చాలా కీలకమని ఒక లక్ష్యం ఏర్పరచుకొని ముందుకు సాగితే విజయం వరిస్తుందని అల్ ఇండియా ఐడల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు యాఖినోద్దిన్ విద్యార్థులకు సూచించారు. అల్ ఇండియా ఐడల్ టీచర్స్ అసోసియేషన్ అధ్వర్యంలో శనివారం ఎస్ఎస్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పదో తరగతి, ఇంటర్‌లో అత్యధిక మార్కులు సాధించిన ముస్లిం మైనార్టీ విద్యార్థులను ఘనంగా సన్మానించి ప్రశం పత్రాలతో పాటు నగదు రివార్డును అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ జీవితంలో ఎదగాలంటే అత్మ విశ్వసంతో ముందుకు సాగాలన్నారు. ఎవరిపై అధారపడకుండా తమకంటూ ఒక లక్ష్యం ఏర్పర్చుకోవాలన్నారు. కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలన్నారు. ఉపాధ్యాయుల దిశ నిర్దేశంలో ఉజ్వల భవిష్యత్తులో అడుగు పెట్టాలన్నారు. మంచి మార్కులు సాధించిన విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో ఇబ్రహీం, జుబేర్, అయిట సంస్థ మీడియాకో-ఆర్డినేటర్ నసీరుద్దీన్, అబ్దుల్ ఖుద్దుస్, కమాల్ పాల్గొన్నారు.

## ఘనంగా కన్యకా పరమేశ్వరి జయంతి ఉత్సవాలు

-పూజలు చేసిన ఎమ్మెల్యే, కార్పొరేటర్‌లు



కన్యకా పరమేశ్వరి జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

**రామచంద్రాపురం, మే 18, ప్రభాతవార్త:** ఆర్యవైశ్యుల ఆరాధ దైవం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి జయంతి ఉత్సవాలను శనివారం భారతీ నగర్ డివిజన్ పరిధిలోని కన్యకా పరమేశ్వరి ఆలయంలో భక్తి శ్రద్దలతో ఘనంగా జరుపుకున్నారు. జయంతి ఉత్సవాల్లో ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యేను ఆలయ కమిటి బాధ్యులు ఘనంగా సన్మానించారు. నియోజకవర్గంలోని ఆర్యవైశ్యుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్‌లు సింధు ఆదర్శ్‌రెడ్డి, బూరుగడ్డ పుష్పనగేష్, మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య యాదవ్, బిఆర్ఎష్ నాయకులు పరమేశ్ యాదవ్, కుమార్ గౌడ్, ఐలేష్ తదితరులు పాల్గొన్నారు.

## సబ్సిడీపై జీలుగ విత్తనాలు సిద్ధం

**కొండపాక, మే 18, ప్రభాతవార్త**
భూసారాన్ని పెంచి నెలలో చౌడును తగ్గిచడానికి పచ్చిరొట్టె విత్తనాలు ఎంతో ఉపయోగపడతాయని మండల వ్యవసాయ అధికారి ప్రియాదర్శిని తెలిపారు. వెలికట్ట క్రాస్ రోడ్డులోని అగ్రోస్ కేంద్రంలో రైతులకు పచ్చిరొట్టె ఎరువులు జీలుగా, జనుము విత్తనాలు 60 శాతం సబ్సిడితో రైతులకు శనివారం నుండి అందుబాటులో ఉంచినట్లు అమె తెలిపారు. జీలుగా 30 కిలోల సంచి ధర రూ॥ 1130. జనుము విత్తనాలు 40 కిలోల సంచికి రూ॥ 1430 ఉంటుందన్నారు. విత్తనాలు కావాల్సిన రైతులు పట్టాదారు పాస్ బుక్ జిరాక్స్ కాఫీలు తీసుకెళ్లి విత్తనాలు సబ్సిడిపై కొనుగోలు చేయాలని సూచాంచారు.

## బిఆర్ఎస్ ఓర్వలేకనే బురదజల్లే ప్రయత్నం చేస్తుంది

**కొండపాక, మే 18, ప్రభాతవార్త :** ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వనికి వస్తున్న అధారనను చూసి ఓర్వలేకనే ప్రభుత్వం పై బిఆర్ఎస్ పార్టీ బురదచల్లె ప్రయత్నం చేస్తుందని కాంగ్రెస్ పార్టీ కొండపాక మండల అధ్యక్షుడు వాసరి లింగరావు అన్నారు. వెలికట్ట క్రాస్ రోడ్డులో అయన కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి అనంతుల నరేందర్, పిఎసిఎస్ డైరెక్టర్ బూర్గుల సురేందర్‌తో కలిసి మాట్లాడారు. గత 10 సంవత్సరాల్లో చేయలేని పనులను కాంగ్రెస్ ప్రభుత్వం చేయడానికి ముందుకు సాగుతుందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి అగస్టు 15లోపు రైతు రుణా మాఫీ చేయడంతోపాటు ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలను కూడా అమలు చేయడానికి సిద్ధమైనందుకు వారు హర్షం వ్యక్తం చేశారు. అకాల వర్షాల కారణంగా తడిసిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అధికారులకు సీఎం అదేశించడం సంతోషకరమైన విషయమన్నారు. రైతులు ఇతర పార్టీల నాయకుల కల్లబొల్లి మాటలు నమ్మి మోసపోవద్దని కోరారు. రైతులు పండించిన సన్న బియ్యనికి రూ॥ 500 బోనస్ ప్రకటించడంతో రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపోయిందన్నారు. సమావేశంలో పెద్దంకుల శ్రీకాంత్, మూడోజు సిద్దులు, మంగళి శ్రీను, కొంద్ర నరేందర్, మెరుగు ప్రభాస్ తదితరులు పాల్గొన్నారు.

### ఖేడ్ గిరిజన గురుకులంలో ఇంటర్‌లో ప్రవేశానికి స్పాట్ కౌన్సిలింగ్

**నారాయణఖేడ్, మే 18 ప్రభాతవార్త:** తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల బాలుర కళాశాల నారాయణఖేడ్ సంగారెడ్డి జిల్లాలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశాల కొరకు గిరిజన విద్యార్థులు హైదారాబాద్‌లో జరిగే స్పాట్ కౌన్సిలింగ్ కు విద్యార్థులు హాజరుకావాలని నారాయణఖేడ్ గిరిజన గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సల్ల విజయ్‌కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం లో ఎంపీసీ, బైపీసీ గ్రూపులలో మిగిలిన సీట్లకు స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. స్పాట్ అడ్మిషన్ల కొరకు ఈనెల 23వ తేదిన ప్రాంతీయ సమన్వయ అధికారి కార్యాలయం, మానస హిల్స్, రాజేంద్రనగర్, రంగారెడ్డి జిల్లా తెలంగాణ గిరిజన గురుకులంలో ఉదయం 10.30 గంటలకు విద్యార్థులు హాజరుకావాలని ఆయన కోరారు. విద్యార్థులు తమ ఒర్జినల్ సర్టిఫికెట్లతోపాటు రెండు సెట్ల జీరాక్సు కాపీలు తీసుకుని రావాలన్నారు. మిగతా వివరాలకు సెల్‌నెం. 8333 925393, లేదా 7382931496కు సంప్రదించాలని ప్రిన్సిపాల్ కోరారు.